

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's to reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321



AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం



www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
శుక్రవారం 25, ఏప్రిల్ 2025
సంపుటి : 15
సంచిక : 181
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్




వివరాలు 2లో..

## ఎక్కడ నక్కినా
# వెతికి శిక్షిస్తాం

- వారికి మద్దతు ఇస్తున్న వారిని సైతం వదలబోం
- కలలో కూడా ఊహించని విధంగా శిక్ష
- వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే
- బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ ఘాటు హెచ్చరిక



# పోలీస్ శాఖకు సిఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఇండియా జస్టిస్ రిపోర్ట్ - 2025 లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిఎస్ శాంతికుమారి కూడా వారిని అభినందించారు.



వివరాలు 8లో..

# రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్‌ల భేటీ



పేజీ 2లో

## బిఆర్ఎస్ ధరణితో
# తీవ్ర నష్టం

- భూభారతితో పారదర్శక విధానం
- దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు తీరుస్తాం
- అక్కన్నపేట సదస్సులో మంత్రి పొన్నం



## పదేళ్ల బిఆర్ఎస్ పాలన
# స్వర్ణయుగం

- గ్రామ స్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేశాం
- ఉద్యమ కలను సాకారం చేసిన కేసీఆర్
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

పేజీ 2లో

## ఉగ్రదాడిపై సోకాల్డ్
# సెక్యులరిస్టులు మాట్లాడరేం

- రాహుల్ విదేశాలకు వెళ్లినప్పుడల్లా ఏదో అలజడి
- మెదక్ ఎంపి రఘునందన్ రావు విమర్శలు



పేజీ 2లో



పేజీ 2లో

# కాశ్మీర్ ఘటనపై కాంగ్రెస్ తీరు బాధాకరం

## స్కూటీలు..తులం
# బంగారం ఏమాయె

- ప్రజలు మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ
- వరంగల్ పర్యటనలో కవిత విమర్శలు

2



# నేడు కాశ్మీర్‌కు ఆర్మీ చీఫ్

శ్రీనగర్ న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

: ఇండియన్ ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం జమ్ము కశ్మీర్‌కు వెళుతున్నారు. పహల్గాంలో ఉగ్రమూకల దాడి తర్వాత శ్రీనగర్‌లో భద్రతా పరిస్థితులను స్వయంగా సమీక్షించాలని ఆయన నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. భారత్ కౌంటర్ ఆపరేషన్స్‌పై సీనియర్ మిలటరీ కమాండర్లతో ఆయన చర్చించనున్నారు. ఎల్ఓసీ దగ్గర తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై కూడా ఆయన చర్చిస్తారు. పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన నరమేధం ఘటన తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పర్యాటకులే లక్ష్యంగా జమ్ముకాశ్మీర్‌లో టెర్రరిస్టులు తెగబడ్డారు. ఆర్మీ యూనిఫాంలో వచ్చి, మతం అడిగి మరీ కాల్పులు జరిపారు. దొరికిన వాళ్లను దొరికినట్లు- పిట్టలను కాల్చినట్లు- కాల్చి చంపేశారు.



పేజీ 2లో

# ముగిసిన వాన్స్ భారత పర్యటన

# ఉగ్రదాడిపై సోకాల్డ్ సెక్యులరిస్టులు మాట్లాడరేం

## రాహుల్ విదేశాలకు వెళ్లినప్పుడల్లా ఏదో అలజడి

## మెదక్ ఎంపి రఘునందన్ రావు విమర్శలు

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు. ఈ సందర్భంగా అమరులకు సంతాపం తెలిపారు. పహల్‌గామ్‌లో తీవ్ర వాదుల చర్య దుర్మార్గమైనదని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అన్యపుణ్యం తెలవని 27మంది పర్యాటకులను ఉద్రవాదులు దుర్మార్గంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లినప్పుడల్లా దేశంలో అలజడులు జరుగుతున్నాయని ఆరోపించారు. జమ్మూ కశ్మీర్‌లో తెలంగాణకి చెందిన 150మంది పర్యాటకులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనపై సోకాల్డ్ సెక్యులర్ మేధావులు ఎందుకు నోరు మెదపడం లేదని.. వారికి దేశం పట్ల ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. తమిళనాడు సిఎం స్టాలిన్, కమలహాసన్, ప్రకాశ్‌రాజ్ ఎందుకు జమ్మూ కశ్మీర్ ఘటనపై నోరు మెదపడం లేదని.. ఈ దేశంపై మీకు ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. టెర్రరిస్ట్ సంస్థలపై మోదీ ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటు-ందని అన్నారు. రాబర్ట్ వాద్రా బీజేపీపై బురదజల్లటం మానుకోవాలని.. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ నిర్ణయాల వల్ల హైదరాబాద్‌లో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఒవైసీ పేద ముస్లింల కోసం ఆలోచించడం లేదని చెప్పారు. డెవలప్‌మెంట్‌కి ముస్లింలను దూరంగా ఉంచేది ఏంఐఎం పార్టీ అని విమర్శించారు. గత రెండు రోజులుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో జరుగుతున్న సంఘటనలు బాధాకరమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఒక వర్గానికి చెందిన కొంతమంది శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మదర్సాల గురించి రేవంత్ ప్రభుత్వం ఆలోచించాలని చెప్పారు. తెలంగాణను ఇస్లామిక్ అడ్డాగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హిందూ ధర్మం పరమత సహనాన్ని పాటించమని చెబుతోందని అన్నారు. హిందూ దేవాలయాల మీద దాడులు చేస్తే ప్రజలు ఊరుకునే పరిస్థితిలో ప్రస్తుతం లేరని అన్నారు. మతం పేరిట జరిగిన దాడులను హిందువులు ఖండించాలని.. ఆలోచించాలని చెప్పారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మదర్సాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అల్లకల్లోలంగా మారిందని ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.

# కాశ్మీర్ ఘటనపై కాంగ్రెస్ తీరు బాధాకరం

## భద్రతా వైఫల్యం పేరుతో రాజకీయ పాకులాట

## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బిజెపి లక్ష్మణ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఉగ్రదాడిపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరమని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ భద్రతా వ్యవస్థ వైఫల్యాన్ని చూపించేందుకు ప్రయత్నిస్తూ రాజకీయ లబ్ధి కోసం మాట్లాడుతుందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాజాగా జరిగిన కాంగ్రెస్ నేతలు సమావేశంలో దాడి ఘటనను పొలిటికల్ ఈవెంట్‌లా మార్చే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. భద్రతా సమస్యపై అసత్య ప్రచారాలు చేసి ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు కాంగ్రెస్ పూనుకుంటోందని విమర్శించారు. కాగా, కాంగ్రెస్ పార్టీకి పాకిస్తాన్ పట్ల ఉన్న ప్రేమ కొత్తది కాదని, ఇప్పటికే మన రాష్ట్రానికి చెందిన కొందరు కాంగ్రెస్ నేతలు పాకిస్తాన్‌ను ప్రేమిస్తున్నారని అన్నారు. అలాంటి నేతలకు భారత భద్రతపై మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు. అలాగే కాంగ్రెస్ నేతలు హిందువులపై దాడులను నెపంగా చూపించి 'సాఫ్రాన్ టెర్రరిజం' అంటూ మాట్లాడినవాళ్లే.. ఇప్పుడేమిటో 'ఇస్లామిక్ టెర్రరిజం', 'జిహాదీ టెర్రరిజం' అనే పదాలను ఉపయోగించేందుకు కూడా భయపడుతున్నారని విమర్శించారు. రాబర్ట్ వాద్రా చేసిన వ్యాఖ్యలు ఉగ్రవాదాన్ని సమర్థించేలా ఉన్నాయని పేర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ అతని వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కావాల్సినప్పుడు మాట్లాడే బీఆర్ఎస్ పార్టీ ఈ విషయంలో మాత్రం నోరు మెదపకపోవడమేమిటని ఆయన అన్నారు. మజ్లిస్ పార్టీకి మద్దతు ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తుందా అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. ట్విట్టర్ లో చురుగ్గా ఉండే కేటీఆర్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్‌కు సహకరించారని అన్నారు. చివరగా కాంగ్రెస్ చౌకబారు రాజకీయాలు మానుకోవాలని, దేశ భద్రత వంటి సున్నిత అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదని ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు.

# ముగిసిన వాన్స్ భారత పర్యటన

## జైపూర్ నుంచి అమెరికాకు తిరుగు ప్రయాణం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ భారత్ పర్యటన ముగిసింది. జె.డి. వాన్స్ తన భార్య, ముగ్గురు పిల్లలు గురువారం జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో వాషింగ్టన్‌కు బయలుదేరినట్లు- అధికారులు తెలిపారు. సోమవారం రాత్రి వాన్స్ కుటుంబం ఢిల్లీ నుండి జైపూర్ చేరుకుంది. మంగళవారం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో దౌత్యవేత్తలు, మేధావులను ఉద్దేశించి అమెరికా- భారత్ సంబంధాలపై ప్రసంగించారు. అంతకు ముందు ఆయన కుటుంబసమేతంతగా అంబర్ కోటను సందర్శించారు. జైపూర్ చేరుకోవడానికి ముందు బుధవారం ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను కూడా సందర్శించారు. వాన్స్ సోమవారం ఢిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయ సందర్శనతో తన భారత పర్యటనను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అంనతరం ప్రధాని మోడీతో సమావేశమయ్యారు.

# స్కూటీలు..తులం బంగారం ఏమాయె

**వరంగల్ అక్షిత ప్రతినిధి :**

వరంగల్ గడ్డ అంటే ఉద్యమాల గడ్డని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని.. వరంగల్ లో సభ పడితే విదేశాల్లో ఉన్న వాళ్ళు కూడా వచ్చి మద్దతు తెలిపారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గుర్తు చేసారు. వరంగల్ జిల్లాలో ఆమె పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆమె ఓరుగల్లులోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ ఆమె ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆపై మీడియాతో ముచ్చటించారు. తెలంగాణ ఉనికిని కోల్పోతున్న సమయంలో కేసీఆర్ పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంతో అందరినీ ఒక్క తాటికి పైకి తెచ్చి తెలంగాణ ను ఉనికి కాపాడాడన్నారు. 2001లో కేసీఆర్ పెట్టిన తెలంగాణ పార్టీ టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తిచేసుకుందని తెలిపారు. ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లల్ని మోసం చేసిందని.. స్కూటీలు ఇస్తామని విద్యార్థులు మోసం చేసారని అన్నారు. అలాగే బంగారం ఇస్తామని చెప్పి మహిళలను మోసం చేసారని తెలిపారు. ఇలా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే మహిళలు సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. తెలంగాణ తలపై కాళేశ్వరం నిర్మించి రైతన్నకు మరోసారి ఇచ్చిన కేసీఆర్ కు మద్దతుగా రైతన్నలు పెద్ద ఎత్తున సభలో పాల్గొనలన్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీలో 12 మంది చనిపోతే ఒత్తిడి మేరకు మాత్రమే తెలంగాణ ఇచ్చిందని, ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ మళ్లీ మోసం చేస్తుంది కుట్రలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆ కుట్రలన్నిటిని పటాపంచలు చేయాలంటే ఈ సభను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఏర్పాటు- చేస్తున్నమని, సభకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అవ్విడా తెలిపారు.

# ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం



## వారికి మద్దతు ఇస్తున్న వారిని సైతం వదలబోం

## కలలో కూడా ఊహించని విధంగా శిక్ష

## వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే

## బీహార్ పర్యటనలో ప్రధాని మోదీ ఘాటు హెచ్చరిక





**పట్నా, అక్షిత ప్రతినిధి :**

ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. ఇది భారతీయ ఆత్మపై జరిగిన దాడి అని ప్రధాని అభివర్ణించారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లిచుకోక తప్పదన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయలేరని మోదీ నిప్పులు చెరిగారు. పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ- పాక్‌పై పలు చర్యలకు ఉపక్రమించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు- దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది. పాక్‌లో భారత సాయుధదళాల సలహాదారులను వెనక్కు పిలిపించుకోవడం తో పాటు- ఇక్కడున్న పాక్ రక్షణ శాఖ సలహాదారులను కూడా దేశం వీడాలని ఆదేశించింది. ఈ క్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం అని మోదీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదని మోదీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతుకాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో యావత్ దేశం ఏకమైందని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాట కులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

# బిఆర్ఎస్ ధరణితో రైతులకు తీవ్ర నష్టం



## భూభారతితో పారదర్శక విధానం

## దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు తీరుస్తాం

## అక్కన్నపేట సదస్సులో మంత్రి పొన్నం

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులకు నష్టం జరిగిందని.. అలాంటి తప్పులు మళ్లీ జరగొద్దనే రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భూ భారతి తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగానే భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గురువారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి అంటేనే ఆత్మగౌరవం. అలాంటి భూమి వివాదాల్లో ఉండకుండా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకొచ్చామని, రైతులకు భూ భారతి ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ధరణిలో 30 లక్షల మంది భూ సమస్య ఉందని పిటిషన్ పెట్టుకున్నారు. ఆ సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుందని.. ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ భూ సేకరణ సమయంలో కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్‌ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాల కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

## గ్రామస్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేశాం

## ఉద్యమ కలను సాకారం చేసిన కేసీఆర్

## ఎక్స్‌లో పోస్ట్ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటు-న్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు-గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు- దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివి÷-లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు- మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.'

# ప్రజలు స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలివస్తామంటున్నారు

## సూర్యాపేట జిల్లా నుంచి 40 వేల మంది తరలింపుకు ఏర్పాట్లు పూర్తి

### మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్



**సూర్యాపేట, అక్షితప్రతినిధి:**

దక్షిణ భారతదేశంలో మరో కుంభమేళాగా తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ జరగనుందని మాజీ రాజ్యసభ సభ్యులు, బి ఆర్ ఎస్ పేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా బి.ఆర్.ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27న జరగనున్న ఎల్కతుర్తి టిఆర్ఎస్ రజతోత్సవ సభలో కెసిఆర్ మాటల కోసం అన్ని వర్గాల ప్రజలంతా ఎదురుచూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని రైతుల పంటలకు నీళ్లు ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోయాయని పండిన కొద్ది పంటను కొనక రైతులు ధాన్యం తగలబెట్టి నిరసన వ్యక్తం చేస్తూ మళ్లీ కెసిఆర్ ను కోరుకుంటున్నారని అన్నారు. నాడు 14 ఏళ్లు ఉద్యమం చేసిన, పదేళ్లపాటు అభివృద్ధి చేసిన, నేడు 16 నెలలు ప్రతిపక్షంలో ఉన్న తెలంగాణ ప్రజల కోసమే బిఆర్ఎస్ పని చేస్తుందన్నారు. కెసిఆర్ ఇన్నాళ్లు మౌనంగా ఉన్నాడని ఇప్పుడు సభలో ఏం చెబుతాడో మాకు ఏం భరోసా ఇస్తాడో అని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. సూర్యాపేట జిల్లా నుంచి 40 వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. అన్ని గ్రామాలు,వార్డుల్లోసమావేశాలు ఏర్పాటు చేసి బిఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధిని, 16 నెలల ప్రభుత్వ వైఫల్యాన్ని వివరించామన్నారు. సభకు వెళ్లే రూట్ మ్యాప్, పార్కింగ్ సౌకర్యం సాయంత్రం వరకు సిద్ధమవుతుందన్నారు. మాజీ మంత్రిసూర్యాపేటశాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో బండెనుక బండి కట్టి 16 బండ్లుగా పయనమైన రైతుల ఎడ్ల పండ్లకు గ్రామ గ్రామాన ప్రజలుబ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని దీంతో రేవంత్ పాలనపై దాడి చేసేందుకుప్రజలుసిద్ధమవుతున్నారని అన్నారు. నేడు కరెంటు ఇవ్వడం లేదని రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని పండిన కొద్ది పంటను కొనడం లేదని ఇటీవల గుర్రం తండా వద్ద రైతులు ధాన్యం తగలబెట్టిన సంఘటనను గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకు వస్తే ప్రజలు తిరగబడతారని వారి వద్దకు రావడం లేదని, జిల్లాకు మంత్రిగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి ఇప్పటివరకు ఒక్క సమీక్ష కూడా చేయలేదని ప్రజలను, రైతులను పట్టించుకునే నాధుడే కరువయ్యాడన్నారు. బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకుసిద్ధమవుతున్నారని ఆర్టీసీ, ప్రైవేట్ వాహనాలు ఏర్పాటు చేసినప్పటికీ సరిపోవడం లేదన్నారు. ఈనెల 27న జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అన్ని వర్గాల ప్రజలు రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగాపిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్,రాష్ట్రకార్యదర్శివైవెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మాజీ జెడ్పిటిసి జిడి బిక్షం, నాయకులు బొమ్మ గాని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

### -ఖమ్మం మాజీ ఎంపీ నామ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



వరంగల్ ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను ఘనంగా జరిపేలా అందరూ కృషి చేయాలని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.ఈ సభలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాల్గొని తెలంగాణ ప్రజలకు భవిష్యత్ దిశానిర్దేశం చేసే అవకాశం ఉందని నామ తెలిపారు.కొత్త ఆలోచనలు ప్రజా సమస్యలపై సమగ్ర పరిష్కార మార్గాలను ఈ సభలో కేసీఆర్ వెల్లడించే అవకాశం ఉందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఐటీ, పారిశ్రామిక అభివృద్ధి నాడు రాష్ట్రానికి తీసుకు వచ్చిన పెట్టుబడులు ఉద్యోగ అవకాశాలు నూతన తెలంగాణకు నాంది పలికినట్టు తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మండల స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. బస్సులు ఇతర వాహనాల ద్వారా ప్రజలను తరలించేలా ఏర్పాట్లు ఆయా నియోజకవర్గ ఇంచార్జిల ఆధ్వర్యంలో చురుకుగా కొనసాగుతున్నాయి అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తోన్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా గత రెండు దశాబ్దాల విజయాలను ప్రజల ముందుంచే ప్రసక్తి ఉందని ఆయన పేర్కొన్నారు. యువత మహిళలు రైతులు కార్మికులు ఉద్యోగులు అంతా ఈ సభకు హాజరవ్వాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీని ఒక ఉద్యమంగా భావించి నిండు హృదయంతో ప్రతి కార్యకర్త ఈ సభ విజయానికి తన వంతు భాగస్వామ్యం అందించాలన్నారు. ఇది ఒక సాధారణ సభ కాదు తెలంగాణ ప్రజల భవిష్యత్ కు దారి చూపించే వేదికగా నిలుస్తుందన్నారు.

# రజతోత్సవ సభకు పండుగలా తరలి రావాలి: ఎమ్మెల్సీ కోటిరెడ్డి




**అక్షిత,తిరుమలగిరి (సాగర్) :**

తిరుమలగిరి (సాగర్) మండల కేంద్రంలో......బి.ఆర్.యస్ పార్టీ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన.....నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లా ఎల్కాతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మండలంలోని ముఖ్య నాయకులకు మరియు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గారు మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పండుగలా తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో.......మాజీ ఎమ్మెల్యే నోముల భగత్,తాజా మాజీ జడ్పీటీసీ శ్రీమతి సూర్య భాషా నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి,కొత్తపల్లి పి.ఏ.సి.యస్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా బి.ఆర్.యస్ నాయకులు బానవాత్ బాబురావు నాయక్,భిక్ష్యా నాయక్,బి.ఆర్.యస్ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య,మాజీ బి.ఆర్.యస్ మండల అధ్యక్షుడు బీవీ రమణ రాజు,ప్రధాన కార్యదర్శి నాగేండ్ల వెంకట్ రెడ్డి,మాజీ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు జయరాం నాయక్,యువ నాయకులు మెరావత్ ముని నాయక్ (ఆస్ట్రేలియా),మాజీ సర్పంచ్ లు,మాజీ యం.పి.టి.సి లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు....

# నీటి సమస్య లేకుండా చూడాలి

### - జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

అడవిదేవులపల్లి మండల కేంద్రంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య పర్యటించి పారిశుద్ధ్యం,నర్సరీలు,వైకుంఠ ధామం,వేసవి కాలం దృష్ట్యా నీటి సమస్య లేకుండా చూడాలని వీధులలో పర్యటించి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.వీరి వెంట ఎంపిడివో మాతంగి రమేష్,ఎంపీవో యం.డి,మోసిన్ బిన్ అహ్మద్,పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య,రవి కుమార్,ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.

# అడవిదేవులపల్లి రైతువేదిక లో భూ భారతి సదస్సు

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**



అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ని రైతువేదిక లో ఉదయం ఏడు గంటలకు భూ భారతి చట్టంపై రైతుల భూ సమస్యలు తీర్చడానికి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు తహసిల్దార్ శ్రీనివాస్ గురువారం విలేఖరులకు తెలిపారు.ఈ సదస్సులో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ పాల్గొంటారని తెలిపారు.భూభారతి గురించి అధికారులు పూర్తి స్థాయిలో వివరిస్తారని తెలిపారు. అడవిదేవులపల్లి మండలానికి చెందిన రైతులు,రైతు సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గోడౌన్ లలో ఉన్న నిల్వలను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం లోని తాటిపూడి గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి సందర్శించారు.గోడౌన్ లో మిల్లర్లు అప్పగిస్తున్న సన్న బియ్యం నిల్వలను వారు పరిశీలించారు.గోడౌన్ ల నిర్వహణ వసతులతో పాటు ఎగుమతులు దిగుమతుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# పార్ట్ టైం అధ్యాపకులకి న్యాయం చేయాలని కేశవరావుకు వినతి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి న్యాయం చేయాలని పార్ట్ టైం అధ్యాపకులు ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావుకి విజ్ఞప్తి చేసినారు. పార్ట్ టైం అధ్యాపకుల బృందం కే. కేశవరావు నివాసంలో కలిసి పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినారు. పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైం స్కేల్ ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేసినారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు మా దృష్టికి వచ్చాయి మీ సమస్యలను పరిష్కరించడానికి తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చినారు పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను అప్పటికప్పుడు ఫోన్ ద్వారా అధికారులకు తెలియజేసినారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన కేశవరావు కి డాక్టర్ తిరునహరి శేషు డాక్టర్ దేవోజి నాయక్ డాక్టర్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం

## మల్టి జోన్ ఐజిపి చంద్ర శేఖర్ రెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 14 మంది సభ్యులు మల్టి జోన్ ఐజిపి ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు.నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కి చెందిన 14 మంది సభ్యులు వరంగల్ కమీషనరేట్ నందు లొంగిపోయారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ కమిషనరేట్ పోలీసుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులను తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం జిల్లాల వారిగా నిర్వహిస్తున్నటువంటి "పోరు కన్న ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి" "ఆపరేషన్ చేయూత " వంటి అనేక ఆదివాసీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా లొంగిపోయినటువంటి నిషేదిత మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయల గురించి తెలుసుకుని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని వివిధ హెూదాలో పనిచేయుచున్న 14 మంది నిషేధిత సిపిఐ మావోయిస్టులు ఏరియా కమిటీ సభ్యులు ఏసీఎం- 02, పార్టీ సభ్యులు పీ, ఎం 07, మిలిషియా కమాండర్- 01, మిలిషియా సభ్యులు- 04, మొత్తం 14 మంది గురువారం మల్టి జోన్ ఐజీపీ ఎదుట లొంగిపోవడం జరిగింది.

**లొంగిపోయిన వారి వివరాలు:**

ఏ ,ఓ,బీ,ఎస్,జెడ్,సి డివిజనల్ కమిటీలో పని చేసిన గాలికొండ ఏరియా కమిటీకి చెందిన ఏరియా కమిటీ సభ్యుడు మడవి అంద, రాజేష్, కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల రవి ఉదయ్ కి చెందిన ప్రొటెక్షన్ టీం లో పని చేసిన ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి. వివిధ మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీలలో పని చేసినటువంటి పార్టీ సభ్యులు అయిన మరకం హిడుమే, మడకం జోగి కోవాసి జోగి, పోడియం భూమిక సోడి కోసి వెన్నెల, సోడి బుద్రి బద్రి, మడవి పూజే, హేమ్లా సోను, సోడి రమేష్ భీమా మిలిషియా సభ్యులుగా పని చేసిన అట్టం బుద్ర, కోవాసి ఇదుమ, కోర్సా లాలు, హేమ్లా సుక్కు అర్జున్, కోర్సా సుక్కు. పై లొంగిపోయినటువంటి మావోయిస్టు పార్టీ సభ్యులు అగ్రనాయకుల ఆదేశాల మేరకు ఛత్తీస్‌గఢ్ ఒరిస్సా రాష్ట్రలలో అనేక పలు విధ్వంసకర సంఘటనలలో పోలీసులపై దాడి చేసిన ఘటనలలో అమాయక ప్రజలను ఇన్ఫార్మర్ల నెపంతో హత్య చేసిన పలు సంఘటనలలో పాల్గొన్నారాన్నారు. ఈ సందర్భంగా ఐ,జి,పీ మాట్లాడుతూ.



గడిచిన సంవత్సర కాలంగా తెలంగాణ రాష్ట్ర పోలీసులు నక్సల్ వ్యతిరేక కార్యక్రమాలలో విశేషంగా కృషి చేయడం జరిగిందని. అందులో భాగంగా జనవరి, 2024 నుండి ఈ రోజు వరకు వివిధ సందర్భాలలో జరిగిన ఎదురు కాల్పులలో 18 మంది సాయుధ మావోయిస్టులు, వారిలో ముగ్గురు 03 రాష్ట్ర కమిటీ సభ్యులు చనిపోవడం జరిగిందనిజనవరి, 2025 నుండి నేటి వరకు వివిధస్థాయిలలో పని చేస్తున్న 12 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయడం జరిగిందని ఒక రాష్ట్ర కమిటీ సభ్యురాలితో పాటు మొత్తం 250 మంది మావోయిస్టులు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలవడం జరిగిందని భారత దేశంలోనే అత్యుత్తమమైన సరెండర్ పాలసీని తెలంగాణా రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతున్నది. అందులో భాగంగా లొంగిపోయిన నక్సలైట్లకు, వారి పునరావాసం కొరకు ఈ క్రింది సదుపాయాలు కల్పించడం జరుగుతున్నదనివారి మీద ప్రకటించబడి ఉన్న రివార్డు డబ్బులను వారు లొంగిపోయిన 24 గంటలలోపు బ్యాంకు డీ, డి రూపంలో అందచేయడం జరుగుతున్నది. వారికి ఆరోగ్యపరంగా సమస్యలున్నట్లైతే, తగు వైద్య చికిత్స చేయించి, నయం చేయించడం జరుగుతున్నదని వారి యొక్క పునరావాసానికి తగువిధంగా ప్రభుత్వం నుండి సహాయం మరియు తోడ్పాటును అందచేసి, పునరావాసం కల్పించడం జరుగుతున్నది.వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి పునరావాసం ఇతర బాగోగులను చూసుకుంటూ, వారికి అండగా ఉండటం జరుగుతున్నదనిఅజ్ఞాతంలో ఉన్న నాయకత్వం స్థాయిలోని మావోయిస్టు క్యాడర్ లలో చాలా మంది వృద్ధాప్య అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లుగా తెలుస్తున్నదని మావోయిస్టులను జనజీవన స్రవంతిలో కలవమంటూ విజ్ఞప్తి చేస్తూ వివిధ పద్ధతులు మాధ్యమాల ద్వారా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు సమాచారం అందించడం జరుగుతున్నదని ఈ సందర్భంగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు, వారి కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులకు తెలంగాణ పోలీసు శాఖ చేస్తున్న అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు బయటికి వచ్చి, జనజీవన స్రవంతిలో కలవడానికి ముందుకు వస్తే, వారు ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ, వారు క్షేమంగా బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలవడానికి కావాల్సిన తగు ఏర్పాట్లు చేయడంతో పాటుగా, సరెండర్ పాలసీలో భాగంగా తక్షణమే వారికి పునరావాసాన్ని తెలంగాణ పోలీస్ శాఖ కల్పిస్తుందని అన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# వాణిజ్య యుద్ధం అమెరికాకూ నష్టమే

## సంపాదకీయం...

'విమోచన దినం' పేరిట అమెరికా అధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్ ఏప్రిల్ 2న మొదలు పెట్టిన వాణిజ్య యుద్ధానికి అనేక పార్శ్వాలు ఉన్నాయి. చైనా, ఐరోపా యూనియన్, జపాన్, ఇండియా వంటి అతి పెద్ద దేశాలతోపాటు ప్రపంచంలో అతి పేద దేశమైన లెసోతో పాటు అనేక చిన్న దేశాల మీద కూడా వాణిజ్య సుంకాలు విధించాడు. ఇప్పుడంటే అమెరికా-చైనాలు దెబ్బకు దెబ్బ అన్నట్లుగా ఒకదాని మీద ఒకటి 145 శాతం సుంకాలు విధించుకున్నాయి. కాని లెసోతో మీద 50 శాతం సుంకాలు విధించే నాటికి చైనా మీద విధించిన సుంకాలు 45 శాతమే. ట్రంప్, అమెరికాల సుంకాల దెబ్బ పడని 'మిత్ర దేశం' అంటూ ఏదీ మిగలలేదు.స్వేచ్ఛా వాణిజ్యం పేరిట ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులు ఎక్కడికైనా సంచరించడానికి కల్పించుకున్న వెసులుబాటు కూడా ధనిక దేశాల్లోని పెట్టుబడిదారీ సంక్షోభాన్ని అధిగమించడానికి అక్కరకు రాకుండా పోయింది. అందుకే ఇప్పుడు ప్రపంచాధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి అమెరికా కొత్త వ్యూహాన్ని అనుసరించాలని ట్రంప్ భావిస్తున్నాడు.




సుంకాల యుద్ధం ద్వారా బలహీనపడుతున్న అమెరికన్ ఆధిపత్య ఆర్థిక వ్యవస్థను కొత్త మార్గం పట్టించవచ్చని ఊహిస్తున్నాడు.అమెరికా ప్రస్తుతం అనేక దేశాలతో వాణిజ్య లోటు ఎదుర్కొంటున్నది. అంటే ఆ యా దేశాలకు అమెరికా చేసే ఎగుమతుల విలువ కన్నా ఆ యా దేశాల నుండి చేసుకుంటున్న దిగుమతుల విలువ ఎక్కువగా ఉంటుంది. దీనిని సరిదిద్దడానికే ట్రంప్ యంత్రాంగం సుంకాల పెంపును మార్గంగా ఎంచుకున్నది. అమెరికాతో వాణిజ్యం నెరపే ఏ దేశమైనా దానికి వాణిజ్య లోటు వున్నదా? మిగులు వున్నదా? అనే అంశంతో సంబంధం లేకుండా-కప్పం కట్టాల్సిందే. మాతో వ్యాపారం చేసే ఏ దేశమైనా మాకు లాభం చేకుర్చాల్సిందే అనేది ట్రంప్ వాదన. తద్వారా ప్రపంచ దేశాలతో అమెరికాకు ఉన్న భారీ వాణిజ్య లోటును పూడ్చుకోవాలని చూస్తున్నారు. వాస్తవానికి ఏ దేశానికైనా ఒక దేశంతో వాణిజ్య మిగులు ఉంటే ఇంకో దేశంతో వాణిజ్య లోటు ఉండనే ఉంటుంది. కానీ అమెరికా ప్రతి దేశంతో తనకు వాణిజ్య మిగులు ఉండాలని భావిస్తుంది. అందుకు సుంకాల విధింపును మార్గంగా ఎంచుకున్నది. అయితే ట్రంప్ వాణిజ్య వ్యూహం వికటించి అమెరికన్ స్టాక్ మార్కెట్, బాండ్ మార్కెట్ కుదేలైపోయాయి. ఈ అనూహ్య పరిణామాలతో ట్రంప్ సుంకాల అమలును 90 రోజుల పాటు వాయిదా వేశాడు. అయితే అమెరికాతో అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉన్న చైనాతో సుంకాల యుద్ధం మాత్రం తీవ్రతరంగా కొనసాగుతున్నది. మిగిలిన దేశాల మెడల మీద ఈ సుంకాల కత్తి ఇంకా వేలాడుతూనే ఉన్నది.ట్రంప్ ఏకపక్షంగా విధించిన ఈ సుంకాల పర్యవసానంగా అమెరికన్ స్టాక్ మార్కెట్ పతనాన్ని చవిచూసింది. దీని ప్రభావం బాండ్ మార్కెట్ల (అమెరికా వివిధ దేశాల నుండి తెచ్చుకున్న అప్పులకుగానూ హామీగా జారీ చేసే సార్వభౌమ తాకట్టు పత్రాల అమ్మకాలు-కొనుగోళ్లు జరిగే మార్కెట్) మీద కూడా పడింది. ఇది స్టాక్ మార్కెట్ కన్నా అత్యంత కీలకమైనది. ఇది కూడా దెబ్బతినేసరికి ట్రంప్ వెనుకడుగు వేశాడు.సుంకాల అమలును 90 రోజులపాటు వాయిదా వేస్తున్నా. ఈ 90 రోజుల్లోగా ప్రతి దేశం వచ్చి మాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవాల్సిందే. అప్పటిదాకా ప్రతి దేశం పది శాతం ఫ్లాట్ రేటున సుంకాలు చెల్లించాల్సిందేనని ట్రంప్ ప్రకటించాడు. అంటే మన సినిమాల్లో చూపిస్తున్నట్లు మాఫియా డాన్ ఆధిపత్యాన్ని అంగీకరించడానికి అతని ముందు మోకరిల్లి చేతిని ముద్దాడినట్లు సంకాల తగ్గింపు కోరుకునే దేశాలన్నీ వచ్చి అమెరికన్ సామ్రాజ్య చక్రవర్తులుంగారుగా తనని తాను భావించుకుంటున్న ట్రంప్ ముందు సాగిలపడాలని కోరుకుంటున్నాడు. అయితే పది శాతం ఫ్లాట్ రేటు సుంకం మీద ఎలాంటి రాయితీ ఉండదని స్పష్టం చేశారు.ట్రంప్ విధించిన ఈ సుంకాల మూలంగా 2024లో 2.5 శాతంగా ఉన్న సుంకాలు ఒక్కసారిగా 22 శాతానికి పెరిగాయని, 1910 తర్వాత అమెరికా విధించిన సుంకాల్లో ఇదే అత్యధికమని 'ఫిచ్' రేటింగ్ కంపెనీ పేర్కొన్నది.చాలా దేశాలు అమెరికాతో వాణిజ్య చర్చలకు సిద్ధపడ్డాయి. కానీ చైనా మాత్రం ట్రంప్ ఆడమన్నట్లు ఆడడానికి సిద్ధపడకపోగా చైనా మీద అమెరికా ఎంత శాతం సుంకాలు విధిస్తే చైనా కూడా అమెరికా మీద అంతే సంకాలు విధిస్తూ వచ్చింది. చైనా అమెరికన్ దిగుమతుల మీద, అమెరికా చైనా ఎగుమతుల మీద 145 శాతం సుంకాలు విధించింది. అయితే ట్రంప్ తనదే పైచేయి అని చాటి చెప్పడానికి చైనా మీద సుంకాలు 245 శాతానికి పెంచినట్లు ప్రకటించాడు. కానీ చైనా మాత్రం ఈ పెంపు 'నామ్ కే వాస్తే' తప్పితే 145 శాతానికి మించి సుంకం విధించడం సాధ్యమయ్యే పని కాదని స్పష్టం చేసింది.ఇప్పుడు నడుస్తున్న అంతర్జాతీయ వాణిజ్యం అంతా ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) విధివిధానాలకు లోబడి ఉంది. ఇది రూపొందించింది కూడా సామ్రాజ్యవాద శక్తులే. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో అగ్రగామిగా ఉన్నందున డబ్ల్యుటిఓ చట్రం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని శాశ్వతంగా తాను శాసించగలనని అమెరికా భావించింది. అంతర్జాతీయంగా శ్రామికవర్గంలో ఉన్న విభజన కారణంగా పేద దేశాలు నాసిరకం సాంకేతికత కూడిన సరుకులు ఉత్పత్తి చేస్తే ఆధునిక సాంకేతికత ద్వారా తాను ఉత్పత్తి చేసే సరుకులకు మార్కెట్‌లో గిరాకీ ఏర్పడి మంచి లాభాలు సంపాదించుకోవచ్చని తలచింది. పేద దేశాలు ఎంత సాంకేతిక అభివృద్ధి సాధించినా తాము వాటికన్నా పదడుగులు ముందే ఉంటామని సామ్రాజ్యవాద దేశాలు ధీమాగా ఉండేవి. పరిశ్రమలు మాకు, వ్యవసాయం గనుల తవ్వకాలు మీకు అని వలస పాలనాకాలం నాటి విధానాన్ని మక్కీకి మక్కీగా కాదు గానీ దాదాపుగా అలాంటి నమూనానే డబ్ల్యుటిఓ ద్వారా బలహీన, పేద దేశాల మీద రుద్దారు. పనిలో పనిగా అమెరికా తన వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి సబ్సిడీలు ఇచ్చుకునే అవకాశాన్ని అట్టేపెట్టుకున్నది.డబ్ల్యుటిఓ చట్రం పరిధిలో కూడా శాస్త్ర సాంకేతిక రంగాలను అభివృద్ధి చేసుకుని, వాటిని పారిశ్రామిక రంగంతో అనుసంధానించుకుని సామ్రాజ్యవాద దేశాలు ఊహించినదానికన్నా వేగంగా, శీఘ్రంగా అంతర్జాతీయ వాణిజ్యంలో పై మెట్టుకు ఎదగడానికి వీలుగా రాజ్యం జోక్యం చేసుకునేందుకు అవకాశం ఉన్నది. సాంకేతిక అభివృద్ధి సాధించడానికి మానవ వనరులు, విజ్ఞానాలను అభివృద్ధి చేయడానికి రాజ్యం ప్రయత్నపూర్వకంగా, ప్రణాళికాబద్ధంగా పెట్టుబడులు పెట్టడానికి, టెక్ రంగానికి రక్షణలు కల్పించడానికి, రాజ్యం ఏ మేరకు సిద్ధపడితే ఆ మేరకు సానుకూల ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది. గుర్తుచేసుకోవాలి. అయితే మన ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదాశీన వైఖరి కారణంగా మన అగ్రగామి స్థానాన్ని చైనాకు వదులుకునే దశకు చేరుకున్నాం.

## కవితకు ఘనస్వాగతం పలికిన నరేందర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఏప్రిల్ 27 న బీఆర్ఎస్. పార్టీ చలో వరంగల్ రజతోత్సవ మహాసభలి సందర్భంగాఎల్కతుర్తి క్రాస్ రోడ్ లో సభా ప్రాంగణానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు పుష్పగుచ్చం తో ఘనస్వాగతం పలికిన అనంతరం,సభ ఏర్పాట్లను పరిశీలించి మరియు ప్రెస్ మీట్ లో పాలగొన్న వరంగల్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.

## నూతన వధువరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**డిండి / అక్షిత ప్రతినిధి :**

డిండి మండల కేంద్రంలో గురువారం ఈ జె ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బల్మూరి లక్ష్మయ్య -చంద్రమ్మ కుమారుడి వివాహం జరిగింది వివాహ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.ఆయన వెంట గిరామోని శ్రీనివాస్, పున్న లింగమయ్య,ఎండీ రషీద్, గుర్రం సురేష్, పీర్ మహమ్మద్, గొడుగు శ్రీశైలం, కటికర్ల కరుణాకర్, జంతుక రేణయ్య, బికుమాండ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ బాధిత రైతులతో కలెక్టర్ సమావేశం





**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేసేటటువంటి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కొత్త లైన్ బాధిత రైతులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ ఇరిగేషన్ %జజు% రమేష్ ఆధ్వర్యంలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్ లైన్ చింతలపాలెం బాధిత రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో భాగంగా బాధిత రైతులు మాట్లాడుతూ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్ లైన్ వల్ల వచ్చే సమస్యలను, గతంలో ఏర్పాటైన శివగంగా లిఫ్ట్ పైప్ లైన్ వల్ల జరిగిన నష్టాన్ని, పైప్ లైన్ పోయే భూమితో పాటు ముక్కలుగా మిగిలిన భూమిని కూడా తీసుకోవాలని, భూ సేకరణ వల్ల ప్రస్తుతం ఇచ్చిన భూ నష్టపరిహారాన్ని మరింత పెంచాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తెలిపిన సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని, భూ సేకరణ చట్ట ప్రకారం భూమి రేటు విషయంలో నష్టపరిహారాన్ని మరింత పెంచే విధంగా చూస్తామని, ప్రతి విషయాన్ని మంత్రి గారితో చర్చించి హుజూర్ నగర్ ఆర్డీవో తో మరొసారి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి బాధిత రైతులకు తప్పకుండా తగు న్యాయం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు , హుజూర్ నగర్ %=ఙా% శ్రీనివాసులు, చింతలపాలెం తాసిల్దార్ సురేందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నంది రెడ్డి ఇంద్రారెడ్డి,వీరం రెడ్డి సంజీవరెడ్డి,షేక్ మౌలాలి,చింతలపాలెం బాధిత రైతులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

### మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పిన్చిన సిపిఎం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 24 అక్షిత ప్రతినిధి :**

కాశ్మీర్లో ఉగ్రదాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం రాష్ట్ర కమిట్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం సిపిఎం ఆధ్వర్యంలో ప్రాణాలు కోల్పోయిన వారికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కాశ్మీర్ కు యాత్రికులుగా వెళ్ళిన అమాయక ప్రజలను ప్రాణాలు తీసుకున్నారని వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఆయూబ్, సీఐటీయూ నాయకులు గుణగంటి రాంచంద్రు, వేణు, వల్లపు దాసు మాధవరావు ఉన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# అంపైర్ల తప్పిదంతోనే కిషన్ ఔట్..



**అక్షిత ప్రతినిధి :**

ఉప్పల్ మైదానం వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ చేతిలో ఏడు వికెట్ల తేడాతో సన్ రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓడిపోయిన సంగతి తెలిసిందే. వారం వ్యవధింలో రెండోసారి ముంబైపై సన్ ఓడిపోయింది. ఈ రెండుసార్లు బ్యాటింగ్ వైఫల్యంతోనే ఆరెంజ్ ఆర్మీ ఓటమి మూటగట్టుకుంది. ఇక ఈ మ్యాచ్ లో ఇషాన్ కిషాన్ ఔట్ పై చెలరేగిన వివాదం క్రికెట్ ప్రేమికులను అలజడికి గురి చేస్తోంది. ముఖ్యంగా ఇన్నింగ్స్ మూడో ఓవర్ ను దీపక్ చాహర్ బౌలింగ్ చేయగా,, లెగ్ స్టంప్ కు కాస్త ఆవలగా వచ్చిన బంతిని కిషన్ వేటాడగా, అది నేరుగా కీపర్ చేతుల్లో పడింది. అయితే దీనిపై అటు వికెట్ కీపర్ ర్యాన్ రికెల్టన్ గానీ, ఇటు బౌలర్ చాహర్ కానీ అప్పీల్ చేయలేదు. అయితే కిషన్ మాత్రం క్రీజును వీడి డగౌట్ కు వెళ్లిపోయాడు. దీంతో అంపైర్ ఔట్ గా ప్రకటించాల్సి వచ్చింది. నిజానికి అక్కడే ట్విస్ట్ నెలకొని ఉంది. నిజానికి ఔట్ కాకుండానే కిషన్ మైదానం వీడి వెళ్లడంపై అంతా ఆశ్చర్యానికి లోనయ్యారు. ముఖ్యంగా సన్ టీమ్ మేనేజ్మెంట్ కు నోటమాట రాలేదు. రీప్లేలో బంతి అటు బ్యాట్ కు గానీ, ఇటు ప్యాడ్ కు గానీ తగల్లేదని తేలింది. అయితే ఎడ్జ్ కానీ బంతికి క్రీజు నుంచి ఇషాన్ ఎందుకు వెళ్లాడోనని ఎవరికీ అంతు పట్టని మిస్టరీగా తేలింది. ఇక ఈ మ్యాచ్ లో ఆరంభంలోనే ట్రావిస్ హెడ్ వికెట్ కోల్పోయిన దశలో ఉన్న సన్.. ఔట్ కాకుండానే, బాధ్యతారాహిత్యంగా పెవిలియన్ కి వెళ్లిన కిషన్ నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అతడిని వెంటనే టీమ్ నుంచి సాగనంపాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తొలి మ్యాచ్ లో సెంచరీ చేయడం తప్పించి, ఆ తర్వాత ఆడిన మ్యాచ్ ల్లో కిషన్ ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో సన్ కు వరుస పరజాయాలు ఎదురవుతున్నాయి. జరిగిన సంఘటన వెనక అంపైర్ల తప్పిదం ఉన్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రూల్ బుక్ పరిశీలిస్తే, అంపైర్లు సమయానుకూలంగా ప్రవర్తించలేదని తెలుస్తోంది. పొరపాటుగా బ్యాటర్ ను ఔట్ గా ప్రకటించి అతను పెవిలియన్ కు వెళ్లిపోతే, అందులో అంపైర్ జోక్యం చేసుకుని వెనక్కి పిలిపించే అధికారం వాళ్లకి ఉంటుందని సమాచారం. గతవారం ఇదే జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో రికెల్టన్ ఔటయి పెవిలియన్ కు వెళ్లిపోతే, థర్డ్ అంపైర్ జోక్యం చేసుకుని, అతడిని వెనక్కి పిలిచిన సంఘటన ఉంది. అదే చొరవ ఇషాన్ విషయంలోనూ ప్రదర్శిస్తే బాగుండేది కదా అని ఆరెంజ్ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఇరువురి విషయంలో ఒక్కలా వ్యవహరించలేదని, ఇది సబబు కాదని పేర్కొంటున్నారు. ఏదేమైనా అటు ఇషాన్, ఇటు అంపైర్ల తప్పిదంతో సన్ రైజర్స్ మూల్యం చెల్లించుకుంది. బ్యాటింగ్ పిచ్ పై చాలెంజింగ్ స్కోరును చేయడంలో విఫలమై, టోర్నీలో ఆరో ఓటమిని మూటగట్టుకుంది. దీంతో ప్లే ఆఫ్స్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. ఇప్పటి నుంచి ఆడబోయే ఆరు మ్యాచ్ ల్లో నెగ్గితేనే నాకౌట్ కు అర్హత సాధిస్తుంది. లేకపోతే, అంతే సంగతులని ఫ్యాన్స్ విమర్శిస్తున్నారు.




## ఇషాన్ కిషన్‌పై ఫిక్సింగ్ ఆరోపణలు

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ మధ్య ఉప్పల్ వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్ ఇషాన్ కిషన్ ఔటవ్వకుండానే వెనుదిరగడం తీవ్ర వివాదాస్పదమైంది. ఆటగాళ్లు అప్పీల్ చేయకుండానే.. అంపైర్ తన నిర్ణయాన్ని ప్రకటించక ముందే ఇషాన్ కిషన్ పెవిలియన్ బాట పట్టడం అనేక సందేహాలకు దారి తీసింది. ఈ ఘటనపై సన్‌రైజర్స్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇషాన్ కిషన్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడని, ముంబై ఇండియన్స్ అధినేత ముఖేష్ అంబానీ తన పలుకుబడితో ఆటగాళ్లతో పాటు అంపైర్లను కొనేసాడని, ఐపీఎల్ మొత్తం ఫిక్సింగ్, స్క్రిప్ట్ ప్రకారమే జరుగుతుందని కొందరు అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇంకొందరైతే ఐపీఎల్‌ను ఎవరూ చూడవద్దని కూడా హితవు పలుకుతున్నారు. దీపక్ చాహర్ వేసిన వేసిన మూడో ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ తొలి బంతిని ఇషాన్ కిషన్ లెగ్ సైడ్ ఆడే ప్రయత్నం చేశాడు. కానీ బ్యాట్‌ను మిస్సైన బంతి కీపర్ చేతిలో పడింది. ఆ వెంటనే ఇషాన్ కిషన్ క్రీజును వదిలాడు. వైడ్ ఇచ్చేందుకు సిద్ధమైన అంపైర్ వినోద్.. ఇషాన్ కిషన్ క్రీజును వీడటం చూసి తన నిర్ణయాన్ని మార్చుకొని ఔటిచ్చాడు. ముంబై వికెట్ కీపర్, బౌలర్లు అప్పీల్ చేయలేదు. బంతి బ్యాట్‌కు తాకిందని పొరబడిన ఇషాన్.. ఇవేవి పట్టించుకోకుండా క్రీజును వీడాడు. కానీ రిప్లేలో బంతి బ్యాట్‌కు తాకలేదని స్పష్టమైంది. దాంతో వివాదం చెలరేగింది. క్రీడా స్ఫూర్తిని చాటాలనే అత్యుత్సాహంతో ఇషాన్ కిషన్ ఘోర తప్పిదం చేశాడు. అయితే ఆటగాళ్లు అప్పీల్ చేయకుండానే అంపైర్ ఎలా ఔటిచ్చాడని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. కానీ కీపర్, బౌలర్ అప్పీల్ చేయకపోయినా ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా అప్పీల్ చేశాడు. ఈ మ్యాచ్ హైలైట్స్ చూస్తే ఈ విషయం స్పష్టంగా అర్థమవుతోంది.

# ఎట్టకేలకు శాంతించాయి..

## పసిడి ధరలు తిరోగమనం రూ.2,400 తగ్గిన తులం ధర

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

గత కొన్ని రోజులుగా రాకెట్ వేగంతో దూసుకుపోయిన బంగారం ధరలు ఎట్టకేలకు శాంతించాయి. లక్ష రూపాయలు అధిగమించిన తులం పుత్తడి ధర యూ టర్న్ తీసుకున్నది. అమెరికా-చైనా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తత పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో ఒక్కసారిగా ధరలు దిగొచ్చాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం పుత్తడి ధర రూ.99,200కి దిగొచ్చింది. అంతకుముందు ఉన్న రూ.1,01,600తో పోలిస్తే రూ.2,400 తగ్గినట్టు అయింది. ఈ విషయాన్ని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. రికార్డు స్థాయికి చేరుకున్న బంగారం ధరలు కరెక్షన్ గురయ్యాయని, చైనా ఉత్పత్తులపై విధించిన సుంకాలు త్వరలో గణనీయంగా తగ్గుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు పుత్తడి ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. ప్రతీకార సుంకాల విధింపుపై ఆందోళనలు తగ్గుముఖం పడితే బంగారం ధర రూ.94-98 వేల మధ్యలో నమోదుకావచ్చునని చెప్పారు. మల్టీ కమోడిటీ ఎక్సేంజ్‌లో జూన్ నెల డెలివరీకిగాను బంగారం ధర రూ.1,435 తగ్గి రూ.95,905గా నమోదైంది.

### పెరిగిన వెండి ధరలు

ఒకవైపు బంగారం ధరలు తగ్గుముఖం పట్టగా..మరోవైపు వెండి ధరలు పెరిగాయి. కిలో వెండి రూ.700 అధికమై రూ.99,200 పలికింది. అంతకుముందు ఇది రూ.98,500 గా ఉన్నది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో వెండి ధరలు పెరిగాయని బులియన్ ట్రేడర్ వెల్లడించారు. మరోవైపు, అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 50 డాలర్లు తగ్గి 3,330.99 డాలర్లకు పరిమితంకాగా, వెండి 32.90 డాలర్లకు చేరుకున్నది.

### గోల్డ్‌కు తగ్గనున్న డిమాండ్: క్రిసిల్

రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న ధరల కారణంగా సమీప భవిష్యత్తులో బంగారానికి డిమాండ్ పడిపోయే ప్రమాదం ఉన్నదని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అంచనావేస్తున్నది. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ విక్రయాలు 9 శాతం నుంచి 11 శాతం లోపు పడిపోవచ్చునని పేర్కొంది. గడిచిన నాలుగేండ్లుగా ఆభరణాల పరిశ్రమ 20 శాతానికి పైగా వృద్ధిని నమోదు చేసుకుంటున్నదని, దీంతో 2021 నుంచి ఇప్పటి వరకు ఇండస్ట్రీ రెండున్నరరెట్లు అధికమైందన్నారు. రికార్డు స్థాయికి చేరుకున్న ధరలతో వచ్చే అక్షయ తృతీయ రోజు అమ్మకాలు గణనీయంగా పడిపోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించింది. దీంతో రిటైలర్లు అమ్మకాలను పెంచుకోవడానికి ప్రమోషన్లు, డిస్కౌంట్లు ప్రకటించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

## లగ్జరీ వస్తూత్పత్తుల కొనుగోళ్లపై టీసీఎస్..

### రూ.10 లక్షలు కంటే విలువైన హ్యాండ్‌బ్యాగులు, చేతి గడియారాలు, స్పోర్ట్స్‌వేర్ తదితర వస్తూత్పత్తుల కొనుగోళ్లపై వర్తింపు

### స్పష్టం చేసిన ఆదాయ పన్ను శాఖ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

రూ.10 లక్షలు, ఆపై విలువ కలిగిన హ్యాండ్‌బ్యాగులు, చేతి గడియారాలు, పాదరక్షలు, స్పోర్ట్స్‌వేర్ తదితర లగ్జరీ వస్తూత్పత్తుల కొనుగోళ్లపై ఇక నుంచి 1 శాతం ట్యాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ (టీసీఎస్) వర్తిస్తుందని ఆదాయ పన్ను (ఐటీ) శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు తాజాగా ఓ నోటిఫికేషన్‌ను ఐటీ శాఖ విడుదల చేసింది. ప్రస్తుతం రూ.10 లక్షలు, ఆపై విలువైన మోటర్ వాహనాలపై 1 శాతం టీసీఎస్ పడుతున్నది. ఈ ఏడాది జనవరి 1 నుంచే ఇది అమల్లోకి వచ్చింది. గత ఏడాది జూలైలో ప్రకటించిన బడ్జెట్‌లో భాగంగా వచ్చిన ఆర్థిక చట్టం-2024 ద్వారానే దీన్ని పరిచయం చేశారు. ఈ క్రమంలో ఇకపై మరికొన్ని ఖరీదైన ఐటెమ్స్‌పైనా సదరు టీసీఎస్ ఉంటుందంటున్నాయి ఐటీ శాఖ వర్గాలు.

**టీసీఎస్ అంటే?**

ఏదైనా వస్తూత్పత్తిని అమ్మినప్పుడు దానికి సంబంధించిన చెల్లింపులు (బిల్ పేమెంట్) జరిగే సమయంలోనే కొనుగోలుదారుడి నుంచి అమ్మేవారు వసూలు చేసే ట్యాక్స్‌నే టీసీఎస్ అంటారు. అయితే కొన్నవారు ఈ పన్ను మొత్తాన్ని తమ ఐటీ రిటర్నులను దాఖలు చేసేటప్పుడు క్లెయిం చేసుకోవచ్చు. కాగా, అదనపు ఆదాయాన్ని ఆర్జించాలనే లక్ష్యంతో ఈ టీసీఎస్ ను విధించట్లేదని, లగ్జరీ వస్తూత్పత్తులను కొనేటప్పుడు కొనుగోలు ఎక్స్‌పర్ట్స్ పేర్కొంటున్నారు.

# జనగామ - సిద్దిపేట హైవేపై లారీ బైక్ ఢీకొని...? ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు...



**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ సిద్దిపేట హైవేపై... జనగామ జిల్లా పెద్ద పహాడ్ స్టేజి వద్ద లారీ బైక్ ఢీకొనగా...?బచ్చన్నపేట మండల కేంద్రనికి చెందిన దాచేపల్లి అభినయ్, ఏనుగుల మహేష్, మంతపురి వివేక్ లకు ప్రమాదవశాత్తు తీవ్ర గాయాలు... జనగామలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించరు... బైక్ పై ఉన్న ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాల కాళ్లు విరిగినట్లు ప్రయాణికులు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వారి పరిస్థితి విషమంగా ఉండడంతో... మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# బొడ్రాయి పండుగకు హాజరైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**అక్షిత/సంస్థాన్ నారాయణపూర్ :**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరయ్యారు . సర్వేల్ దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ సత్యానికి ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి,పల్లె మల్లారెడ్డి, ఏఐవైఎఫ్ మండల నాయకులు శనిగల నరేష్, గడ్డం యాదగిరి, కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి, రాజు, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులు దాడికి నిరసనగా యువకులు కొవ్వొత్తుల ర్యాలీ



**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో పాకిస్తాన్ కి చెందిన ఉగ్రమూకలు దొంగ చాటుగా వచ్చి అమాయకులైన, నిరాయుదులైన హిందూ పర్యాటకులను 28 మందిని కాల్చి చంపిన దుర్ఘటనను నిరసిస్తూ చింతలపాలెం గ్రామంలోని యువత కొవ్వొత్తులతో ర్యాలీని బస్టాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువత మాట్లాడుతూ, అమాయకపు పర్యాటకుల మతాలను, పేర్లను అడిగి, వారి బట్టలు విప్పి అంగాలను చూసి మరి కాల్చి చంపడం అత్యంత హేయమైన చర్య అని, ఇలాంటి ఉగ్రవాదులని కాల్చి పడేయాలని, ఉగ్రవాదాన్ని ప్రోత్సాహిస్తున్న పాకిస్తాన్ దేశం పైన తక్షణమే చర్యలు చేపట్టి, ఈసారి సర్జికల్ స్ట్రైయిక్ లతో కాకుండా యుద్ధాన్ని ప్రకటించైనా సరైన బుద్ధి చెప్పాలని, ఇంకో సారి భారతదేశం జోలికి రావాలంటేనే ఉచ్చ పోసుకునేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుకుంటూ, చనిపోయిన 28 మంది పర్యాటకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ, వారి ఆత్మలకి శాంతి చేకూరాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంజి హనుమంతరావు,గుజ్జుల నరేందర్ రెడ్డి,గులాం హుస్సేన్,ఉదయ్,వెంకటప్ప రెడ్డి,రామిరెడ్డి,గోపి,వెంకట్ రెడ్డి,నవీన్ రెడ్డి,నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: టీఎస్ యుటిఎఫ్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కాశ్మీర్ లోని పహల్గాం లో యాత్రికులను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడి ని తీవ్రంగా పరిగణించాలని ,దోషులను కఠినంగా శిక్షించాలని ,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతను కల్పించాలని... టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు కోరారు. కాశ్మీర్ లో జరిగిన దాడి లో మరణించినవారికి సంతాపంగా టీఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ నుండి డాక్టర్. అంబెద్కర్ విగ్రహం వరకు జరిగిన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది ,అనంతరం చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ...కాశ్మీర్ లో అస్థిరత సృష్టించేందుకు ,టూరిజం మే ప్రధాన ఆర్థికవనరుగా గా ఉన్నందున దానిని దెబ్బతీయడానికి పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ,అమాయకుల ప్రాణాలు తీయడం హేయమైన చర్య అని దీనిని అందరూ ఖండించాలని ,తీవ్రవాదాన్ని తుదముట్టించాలని కోరారు ,ఉప్పలయ్య ,నర్సింహులు ,మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

# జట్టులోకి సంజూ శాంసన్ ?





సంజూ శాంసన్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్ జట్టు ఐపీఎల్ 2025లో దారుణ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆ జట్టు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల లాగే ఆరు మ్యాచ్‌లలో పరాజయాలను చవిచూసింది. ప్లేఆఫ్స్ అవకాశాలు చాలావరకు తగ్గిపోయాయి. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ అంతగా రాణించడం లేదు. రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్ కూడా ఈ సారి అంతగా ఆకట్టుకునే ప్రదర్శన చేయకపోవడం గమనార్హం. ఈ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా సంజు శాంసన్ మూడు మ్యాచ్‌లు ఆడాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ సందర్భంగా సంజూ శాంసన్ గాయపడ్డాడు. ఇంకా పూర్తి స్థాయిలో కోలుకోలేదు. గాయం కారణంగా సంజూ శాంసన్ చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. నేడు రాజస్థాన్ రాయల్స్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో తలపడనుంది. ఈ క్రమంలో సంజూ శాంసన్ ఆరోగ్య పరిస్థితి గురించి రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కీలక అప్డేట్ ఇచ్చాడు. సంజూ శాంసన్ ఆరోగ్యంగా లేదని.. వైద్య బృందం తనకు ఆడటానికి అనుమతి ఇవ్వలేదని ఆయన అన్నారు. సంజూ శాంసన్ ఈ సీజన్‌లో ఏడు మ్యాచ్ లు ఆడాడు. సగటున 30 కన్నా ఎక్కువ పరుగులతో 140 స్ట్రైక్ రేట్‌తో 224 పరుగులు చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో సంజూ శాంసన్ రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగినట్లు రాహుల్ ద్రవిడ్ మీడియా సమావేశంలో చెప్పాడు. సంజూ శాంసన్ లక్నోతో జరిగిన మ్యాచ్ లో ఆడలేకపోయాడని.. ఆర్సీబీతో జరిగే మ్యాచ్ లో ఆడడానికి వైద్యులు అతనికి అనుమతి ఇవ్వలేదని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. సంజూ శాంసన్ ఎందుకు ఆడడం లేదో కూడా ద్రవిడ్ వివరించాడు. వైద్యుల సలహా ప్రకారం వచ్చే మ్యాచ్‌లలో ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పాడు. ఫిజియోను కూడా సంజూ శాంసన్ తో ఉంచామని తద్వారా అతడినికి చికిత్స జరుగుతోందన్నారు. వీలైనంత త్వరగా సంజూ కోలుకునేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. సంజూ ఆరోగ్యాన్ని ప్రతి రోజూ పర్యవేక్షిస్తున్నామన్నారు. సంజూ శాంసన్ తిరిగి జట్టులోకి ఎప్పుడు చేరతాడనేది చెప్పలేమని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. నేడు ఆర్సీబీతో రాజస్థాన్ జట్టు తలపడనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 28న గుజరాత్ టైటాన్స్ జట్టుతో మ్యాచ్ ఆడనుంది. మే 1న సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ముంబై ఇండియన్స్ తో జరిగే మ్యాచ్ ఆడనుంది.

# పాకిస్తాన్‌తో క్రికెట్ సంబంధాలు పూర్తిగా తెగినట్టేనా?



**అక్షిత ప్రతినిధి:**

పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి తర్వాత ఇప్పుడు పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాలని భారతదేశం నిశ్చయించుకుంది. భారతదేశం ఉగ్రవాద దేశానికి వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంది. బుధవారం (ఏప్రిల్ 23, 2025) ప్రధానమంత్రి నివాసంలో జరిగిన సీసీఎస్ సమావేశంలో సింధు జల ఒప్పందం రద్దు, పాకిస్థానీయులకు వీసాలు ఇచ్చేందుకు నిరాకరించడం వంటి అనేక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పుడు బీసీసీఐ తరపున బిగ్ స్టేట్మెంట్ వచ్చింది. భవిష్యత్తులో భారత్, పాకిస్థాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరుగుతుందా లేదా అనే దానిపై కీలక ప్రకటన చ్టేసింది. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పహల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. దుర్ఘటనలో నష్టపోయిన బాధితులకు అండగా నిలబడాల్సిన టైం అని అన్నారు. ఈ ఘటనతో భారత్ , పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలు ఎలా ఉంటాయనే ప్రశ్నిస్తే.... ప్రభుత్వం ఏమి చెబితే అది చేస్తామని అన్నారు. ప్రభుత్వం గతంలో నిర్ణయించినందుననే ఇప్పటి వరకు పాకిస్థాన్‌తో ద్వైపాక్షక సిరీస్‌లు ఆడం లేదు. ఇకపై కూడా పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఉండవు. ఐసీసీ ఈవెంట్ విషయానికి వస్తే, ఐసీసీ ఇన్వాల్వమెంట్ కారణంగా ఆడుతున్నాము అని అన్నారు. రెండు జట్ల మధ్య చివరి ద్వైపాక్షిక లిమిటెడ్ ఓవర్స్ (50 ఓవర్లు) సిరీస్ 2012-13లో జరిగింది, ఆ సమయంలో భారత్ వచ్చిన పాకిస్థాన్ ఈ సిరీస్ అడింది. పాకిస్థాన్ జట్టు 2023 వన్డే ప్రపంచ కప్ సమయంలో ఆడటానికి వచ్చింది. పాలఘాట్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సీసీఎస్ సమావేశం జరిగిన కొన్ని గంటల తర్వాత, పాకిస్థాన్ ప్రధానమంత్రి షాహబాజ్ షరీఫ్ జాతీయ భద్రతా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం గురువారం ఏప్రిల్ 24న జరగాలి. ఈ ప్రకటన పాకిస్థాన్ ఉప ప్రధానమంత్రి మరియు విదేశాంగ మంత్రి ఇషాక్ డార్ ద్వారా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో పోస్టు చేశారు. జాతీయ భద్రత చర్చ ప్రధాన అంశం అని ధృవీకరించారు. ఇంకా ఏం రాశారంటే... "ప్రధానమంత్రి మొహమ్మద్ షాహబాజ్ షరీఫ్ భారత ప్రభుత్వ ప్రకటనకు ప్రతిస్పందనగా గురువారం ఉదయం ఏప్రిల్ 24న జాతీయ భద్రతా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు." అని తెలిపారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





# ప్రభాస్ సినిమాకి పహల్గాం టెర్రర్ ఎటాక్ సెగ.. ఇబ్బందుల్లో చిత్ర నిర్మాతలు



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలోని బైసరన్ అనే అందమైన ప్రదేశంలో ఉగ్రవాదులు దాడి ఎంత భయానకం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ట్రెక్కింగ్‌ని ఇష్టపడే వారికి ఇది స్వర్గధామం కాగా, ఈ ప్రాంతంలో సడెన్ గా పర్యాటకులపై ఉగ్రవాదుల కాల్పులు జరపడంతో దాదాపు 28 మందికి చనిపోయారు. కుల మతాలకు అతీతంగా చిత్ర పరిశ్రమ ప్రముఖులు ఉగ్రదాడిని ఖండించారు. అయితే ఈ దాడి తర్వాత రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న 'ఫౌజీ' సినిమా వార్తల్లోకి వచ్చింది. అందుకు కారణం చిత్ర హీరోయిన్. హను తెరకెక్కిస్తున్న ఫౌజీ సినిమాలో ప్రభాస్‌కి జతగా ఇమాన్వి అలియాస్ ఇమాన్ ఇస్మాయిల్ కథానాయికగా నటిస్తుంది.. సోషల్ మీడియాలో డాన్స్ వీడియోల ద్వారా మంచి ఫేమస్ అయిన ఇమాన్వి ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమాలో అవకాశం దక్కించుకొని అందరి దృష్టిని ఆకర్షించింది. అయితే టెర్రర్ అటాక్ తర్వాత ఈమెపై కొందరు గుర్రుగా ఉన్నారు. అందుకు కారణం ఈవిడ విదేశాల నుండి ఇండియాకి వచ్చినప్పటికీ మూలాలు పాకిస్తాన్ దేశంలో ఉండడమే. పాక్ మాజీ మిలటరీ అధికారి కుమార్తె ఇమాన్వి కాగా, వీరి ఫ్యామిలీ ఢిల్లీలో స్థిరపడింది. జన్మతః పాక్ దేశస్థురాలు కావడంతో ఇప్పుడు ఆమెని ఫౌజీ సినిమా నుండి తీసేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు.



# దర్శకుడికి ఖరీదైన బహుమతి ఇచ్చిన నాని..

ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి స్వయంకృషితో స్టార్ హీరోగా ఎదిగారు నాని. చూడటానికి పక్కింటి అబ్బాయిలా కనిపించే నాని ఎక్కువగా ఫ్యామిలీ ఆడియన్స్‌ని అలరిస్తూ స్టార్ హీరోగా ఎదిగాడు. సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా ప్రేక్షకులకి విభిన్నమైన సినిమాలని అందించాలని ఎప్పుడు తాపత్రయపడుతుంటారు. ఇక ఇప్పుడు నాని మాస్ హీరోగా ఎదిగేందుకు కృషి చేస్తున్నాడని అనిపిస్తుంది. హిట్ 3, ది ప్యారడైజ్ అనే చిత్రాలతో నాని ప్రేక్షకులకి డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతున్నట్టు తెలుస్తుంది.

# సూర్యతో జోడీగా..

గత రెండేళ్లుగా తెలుగు సినిమాలు బ్రేక్‌నిచ్చింది అగ్ర కథానాయిక కీర్తి సురేష్. ప్రస్తుతం ఈ భామ తమిళ ఇండస్ట్రీపై ఎక్కువగా దృష్టి పెడుతున్నది. తాజాగా ఆమె తెలుగు, తమిళ ద్విభాషా చిత్రంలో ఓ భారీ ఆఫర్‌ను దక్కించుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. 'లక్కీ భాస్కర్'తో బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు దర్శకుడు వెంకీ అట్లూరి. త్వరలో ఆయన తమిళ అగ్ర హీరో సూర్యతో ఓ సినిమా చేయబోతున్నారు. మారుతీ కార్లకు సంబంధించిన నేపథ్య కథాంశంతో తెరకెక్కించనున్న బయోపిక్ ఇదని సమాచారం. '796 సీసీ' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారని తెలిసింది. ఈ సినిమాలో కథానాయికగా చాలా మంది పేర్లు వినిపించాయి. తాజా సమాచారం ప్రకారం కీర్తి సురేష్‌ను ఫైనల్ చేసే ఆలోచనలో చిత్ర బృందం ఉన్నట్లు తెలిసింది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ భారీ వ్యయంతో తెరకెక్కించనుంది. మే రెండో వారం నుంచి ఈ సినిమా షూటింగ్ మొదలుకానుందని సమాచారం.





# బాక్సింగ్ నేపథ్యంలో 'జింఖానా'

'ప్రేమలు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన మలయాళీ హీరో నస్లెన్ గఫూర్ నటించిన తాజా చిత్రం 'జింఖానా'. ఖలీద్ రెహమాన్ దర్శకుడు. ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ స్పోర్ట్స్ డ్రామాను శ్రీలక్ష్మి నరసింహ మూవీ మేకర్స్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నది. మంగళవారం నిర్వహించిన ప్రీరిలీజ్ వేడుకకు ప్రముఖ దర్శకుడు హరీష్‌శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ సినిమా మలయాళంలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిందని, నస్లెన్ అద్భుతమైన పర్‌ఫార్మెన్స్ కనబరిచాడని, దర్శకుడు ఖలీద్ రెహమాన్ బాక్సర్ కాబట్టి అదే నేపథ్యంలో అద్భుతంగా చిత్రాన్ని తీశాడని ప్రశంసించారు. స్పోర్ట్స్ కామెడీ చిత్రమిదని, మంచి యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు అలరించే పాటలుంటాయని దర్శకుడు ఖలీద్ రెహమాన్ తెలిపారు. ఈ సినిమాలో అందరూ హీరోలేనని, అద్భుతమైన హాస్యంతో ఆకట్టుకుంటుందని హీరో నస్లెన్ అన్నారు. భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నామని నిర్మాత తెలిపారు.

# గ్రహాలు అనుకూలించాలి!

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన మైథాలజికల్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'కల్కి 2898 ఏడీ' ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించింది. ప్రస్తుతం ఈ సినిమా సీక్వెల్‌కు సన్నాహాలు జరుగుతున్నాయి. తాజాగా ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న దర్శకుడు నాగ్‌అశ్విన్ 'కల్కి-2' విడుదల గురించి సరదాగా వ్యాఖ్యానించారు. 'కల్కి-2' ఎప్పుడు రిలీజ్ చేస్తారనే ప్రశ్నకు బదులిస్తూ "కల్కి' చిత్రాన్ని 3,4 గ్రహాలు ఒకే వరుసలో ఉన్నప్పుడు విడుదల చేశాను. సీక్వెల్‌ను 7,8 గ్రహాలు ఒకే వరుసలో వచ్చినప్పుడు రిలీజ్ చేస్తా. మీరంతా కాస్త వేచి చూడండి' అంటూ సరదాగా స్పందించారు.



# ములుగు కర్రగుట్టల్లో ఎన్‌కౌంటర్

## ఐదుగురు మావోయిస్టుల మృతి

**ములుగు, అక్షిత ప్రతినిధి :**

ములుగు జిల్లాలోని తెలంగాణ– ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భీమారంపాడు సమీపంలోని అటవీప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన భీకర పోరు ఐదుగురు మావోయిస్టులు మరణించారు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాతో పాటు దాదాపు 2500 మంది మావోయిస్టులు భీమారంపాడు సమీపంలోని కర్రగుట్టలో ఉన్నట్లు నిఘావర్గాలకు ఇటీవల సమాచారం అందింది. దీంతో కర్రగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు రెండు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టింది. అటవీ ప్రాంతం మొత్తాన్ని అష్టదిగ్బంధనం చేయడంతో పాటు హెలికాప్టర్లతోనూ మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే తారసపడ్డ మావోయిస్టులపై కాల్పులు జరిపి ఐదుగుర్ని హతమార్చారు. ఈ కూంబింగ్ ఆపరేషన్ నేపథ్యంలో భీమారంపాడు గ్రామస్తులు ఎవరూ కూడా బయటకు రావద్దని భద్రతా బలగాలు హెచ్చరికలు జారీ చేశాయి. కాగా, ఈ ఆపరేషన్ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ హైకమిషన్‌లో సంబరాలు

## కేక్ కట్ చేసుకున్న వీడియోపై దేశవ్యాప్తంగా నిరసనలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఏప్రిల్ 22వ తేదీన పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి ప్రతీ భారతీయుడి మనస్సును కలచివేసింది. ఈ దాడిని ఖండిస్తూ.. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దాడికి దేశమంత కన్నీటిపర్యంతమవుతుంటే.. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ అధికారులు సంబురాలు చేసుకున్నట్లు తెలుస్తోంది. అందుకు ఆధారాలు కూడా ఉన్నాయి. తాజాగా ఆ కార్యాలయంలోకి ఓ వ్యక్తి కేకు తీసుకువెళ్లాడు. మీడియా ప్రతినిధులు ఆ కేకు ఎందుకని ప్రశ్నించగా.. అతను సమాధానం చెప్పకుండా తప్పించుకొని లోపలికి వెళ్లాడు. దీంతో పాక్ అధికారులు ఉగ్రదాడిని సెలబ్రేట్ చేసుకున్నట్లే తెలుస్తోంది. దీనిపై తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ హై కమిషన్ ఎదుట పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు.

# నరమేధం సృష్టించిన వారిని వదలబోం

## వారికి అండదండగా ఉన్న వారినీ వదలం

## ప్రపంచదేశాలకు అర్థమయ్యేలా మోడీ హెచ్చరిక

**పాట్నా, అక్షిత ప్రతినిధి :**

కాశ్మీర్‌లో నరమేధం సృష్టించిన ముష్కరులను, వారికి అండగానిలిచిన వారిని వదిలి పెట్టబోమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలకు భారత్ హెచ్చరిక అర్థం అయ్యేలా ఇంగ్లీష్‌లో కూడా మాట్లాడారు.ప్రధాని నరేంద్ర మోదీ సాధారణంగా హిందీలో ప్రసంగిస్తుంటారు. అంతర్జాతీయ వేదికలపైనా ఇదే భాషలో భారత వైఖరిని స్పష్టం చేస్తుంటారు. కానీ, నేడు బిహార్‌లో నిర్వహించిన ఓ సభలో మాత్రం అరుదైన రీతిలో ఒక్కసారిగా తన ప్రసంగాన్ని హిందీ నుంచి ఆంగ్లంలోకి మార్చారు. పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ.. ఇంగ్లీష్‌లోనూ హెచ్చరించడం గమనార్హం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన బలమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు సూటిగా చేరవేసేందుకు ఆంగ్లంలో ప్రసంగించినట్లు– తెలుస్తోంది. ఇండియా విల్ ఐడెంటిఫై, ట్రాక్ అండ్ పనిష్ ఎవ్రీ టెర్రరిస్ట్ అండ్ దేర్ బ్యాకర్స్' అంటూ ప్రధాని మోదీ ఆంగ్లంలో స్పష్టం చేశారు. బిహార్ గడ్డ నుంచి యావత్ ప్రపంచానికి ఒక విషయం స్పష్టం చేస్తున్నా. ఉగ్రవాదులను, వారికి అండగా నిలిచేవారిని భూమిపై ఎక్కడున్నా సరే వెంటాడతాం. ఉగ్రవాదంతో దేశ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. ఉగ్రవాదాన్ని శిక్షించకుండా వదిలిపెట్టబోం. బాధితులకు న్యాయం చేకూరేలా అన్ని విధాలా ప్రయత్నిస్తాం. ఈ విషయమై దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉందని అంటూ ప్రధాని మోదీ ఇంగ్లీష్‌లో పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి వేళ భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు అని పేర్కొన్నారు. కేవలం ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసేందుకే మోడీ ఆంగ్లలో ప్రసంగించినట్లు అర్థం అవుతోంది.

# ఉద్దేశ్య పూర్వకంగానే దాడులు

## కాశ్మీర్ ఘటనపై కాంగ్రెస్ మండిపాటు

## 25న క్యాండిల్ ర్యాలీలకు పిలుపు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పహల్గాం ఉగ్ర దాడి ఘటనను కాంగ్రెస్ అత్యున్నత నిర్ణాయక మండలి సీడబ్ల్యూసీ తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేసింది. ఇది పిరికిపంద చర్య, పాకిస్థాన్ పన్నిన కుట్రగా పేర్కొంది. దేశవ్యాప్తంగా భావోద్వేగాల్ని రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగానే హిందువులను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపింది. ఈ ఘటనలో నిఘా వైఫల్యాలు, భద్రతా లోపాలపైనా సమగ్ర విశ్లేషణ తప్పనిసరి అని పేర్కొంది. ఐక్యత అత్యంత అవసరమైన ఈ సమయంలో రాజకీయాలు చేయడం దిగ్భ్రాంతికరమని తెలిపింది. అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే భక్తుల భద్రతను జాతీయ ప్రాధాన్యతగా పరిగణించి.. అందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు– చేయాలని కేంద్రాన్ని కోరింది. పహల్గాం దాడి మృతులకు నివాళులర్పించేందుకు ఏప్రిల్ 25న దేశ వ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ తెలిపారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశం యావత్తు ఒక్కటిగా ఉందని, ఈ విషయంలో కేంద్రానికి అండగా ఉంటామని తాజా పరిణామాలపై కర్ణాటక డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ స్పష్టం చేశారు. దేశ సమగ్రతే తమకు అత్యంత ముఖ్యమన్న ఆయన.. కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడతామన్నారు.

# రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్‌ల భేటీ

## కాశ్మీర్ దాగి ఘటన పరిణామాలపై చర్చ

## రెడ్ ఫైల్‌తో వెళ్లడంపై సర్వత్రా ఆసక్తి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కాశ్మీర్ ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్‌లు రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సర్వ సైన్యాధ్యక్షుడు అయిన రాష్ట్రపతిని కలవడంతో ఏదో పెద్దగా జరగబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఈ సమావేశానికి వెళ్లిన ఇద్దరు మంత్రులు, రాష్ట్రపతి ముందు 'రెడ్ ఫైల్' ఉంచారు. ఇప్పుడు ఈ రెడ్ ఫైల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఏముందనే విషయం ఆసక్తిగా మారింది. పాకిస్తాన్‌పై ఏదైనా సైనిక చర్య ఉంటుందా..? మరేదైనా చర్య తీసుకుంటారా..? అని అంతా ఎదురుచూస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ – పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు– తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు– సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా జి20 దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ– దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.

# ఉగ్రవాద నిరోధక చర్యలకు పూర్తి మద్దతు

## పహల్గామ్ దాడి హేయమైన చర్య

## అఖిలపక్ష సమావేశం

## తీవ్రంగా ఖండన

## భవిష్యత్‌లో మళ్లీ దాడులు జరక్కుండా చర్యలు

## విపక్షాల సూచనకు ప్రభుత్వం అంగీకారం

**న్యూఢిల్లీ,**

ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుని, పర్యాటకం వృద్ధి చెందుతున్న సమయంలో స్థానిక పరిస్థితులను ప్రభావితం చేసే లక్ష్యంతోనే పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ ఘటన, తదనంతరం తీసుకున్న చర్యలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష నేతలకు వివరించారు. ఉగ్రదాడికి దారితీసిన లోపాలు, అవి పునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యల గురించి ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర హోంశాఖ అధికారులు వివరించారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారని కిరణ్ రిజిజు తెలిపారు. పార్లమెంట్ సముదాయంలోని భవనంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ కీలక భేటీ నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండు నిమిషాల పాటు– మౌనం పాటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజుజు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సహా ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. పహల్గాం ఉగ్రదాడిని అందరం ముక్తకంఠంతో ఖండించాం. కేంద్రం తీసుకునే ఏ చర్యకై–నా పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రాహుల్ గాంధీ తెలిపారు. కశ్మీర్‌లో శాంతియుత పరిస్థితుల కోసం కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని మల్లికార్జున ఖర్గే అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రభుత్వం వెన్నంటే ఉన్నాం. ప్రధాని మోదీ వీలైనంత త్వరగా అన్ని పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశామని టిఎంసి నేత సుదీప్ బందోపాధ్యాయ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో అమాయక పౌరులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్ని పార్టీల నేతలు ముక్తకంఠంతో ఖండించారు. ఈ ఘటన నేపథ్యంలో దేశ రాజకీయ వర్గాలన్నీ భద్రతా అంశంపై ఒక్కటై చర్చలకు సిద్ధమయ్యాయి. భవిష్యత్తులో ఇటు–వంటి దాడులు మరలా జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా ఉగ్రదాడి జరిగిన తీరును వివరాయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ చర్యలను సమావేశంలో పాల్గొన్న నేతలకు తెలిపారు. దేశ భద్రత విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకటిగా ఉండాలని సమావేశం సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ సమావేశం దాదాపు రెండు గంటలు జరిగింది. ఈ సమావేశంలో ఉగ్రదాడులను అఖిలపక్ష పార్టీలు ఖండించాయి.

# ఎన్‌డిఏ కూటమిలో చేరేందుకు కెటిఆర్ తహతహ

## జనతా గ్యారేజీలో హీరో కొడుకే విలన్

## అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎన్డీఏ కూటమికి దగ్గరయ్యేందుకు కేటీఆర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుకి మాజీమంత్రి కేటీఆర్ వల వేస్తున్నారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేటీఆర్ చంద్రబాబు గురించి పాజిటివ్‌గా మాట్లాడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం గాంధీభవన్‌లో అద్దంకి దయాకర్ మీడియాతో మాట్లాడారు. కనీసం కేసీఆర్ కుటు–ంబం నుంచి కాకుండా వేరే వెలమనైనా బీఆర్ఎస్ అధ్యక్షుడిని చేయగలరా అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. కేటీఆర్‌కి దమ్ముంటే పార్టీ అధ్యక్ష పదవి తీసుకొని బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సవాల్ విసిరారు. అధ్యక్ష పదవి చేపట్టిన రెండు సంవత్సరాలకే కాంగ్రెస్ పార్టీని రేవంత్‌రెడ్డి అధికారంలోకి తెచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీకి జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీ–ఆర్ వర్కింగ్ ప్రెసిడెంటో, నాన్ వర్కింగ్ ప్రెసిడెంటో ఆయనకే తెలియాలని ఎద్దేవా చేశారు. 25 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకా.. టీ–ఆర్ఎస్ పార్టీకా అని నిలదీశారు. తెలంగాణలో టీ–ఆర్ఎస్ పార్టీ లేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టి రెండేళ్లు అయిందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చెప్పారు. జనతా గ్యారేజ్ సినిమాలో ఓనర్ కొడుకు విలన్ అయ్యారని.. బీఆర్ఎస్ పార్టీ జనతా గ్యారేజ్ అయితే పార్టీ ఓనర్ కొడుకు కేటీఆర్ విలనా అని సెటైర్లు గుప్పించారు. కమలం పువ్వు కాడికి గులాబీ పువ్వును అంటగడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు తాము వేర్వేరు కాదని కేటీఆర్ ఇప్పుడు ఎందుకు అంటు–న్నారని ప్రశ్నించారు. చంద్రబాబుకి తమకు సారూప్యత ఉందని కేటీ–ఆర్ చెప్పడం లేదా అని నిలదీశారు. హెచ్‌సీయూ భూముల విషయంలో బీఆర్ఎస్ హ్యాండిల్స్ నుంచి ఫొటోలు ఎందుకు డిలీట్ చేస్తున్నారో చెప్పాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# కెసిఆర్ సభ అంటే జనం వస్తారు

## వరంగల్ వజ్రోత్సవ సభలపై దానం

**హైదరాబాద అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటై 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న సిల్వర్ జూబ్లీ మహాసభపై రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్ నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏప్రిల్ 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ మహాసభ విజయవంతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగే ఈ సభకు ప్రజలు భారీగా హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్‌ను చూసేందుకు, ఆయన ఏమి మాట్లాడతారన్న విషయం పై ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఇకపోతే, కంచ గచ్చిబౌలి భూముల వివాదం రాజకీయంగా హాట్ టాపిక్ అయింది. ఈ వ్యవహారంలో సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ చేసిన రీటీ–÷–వట్ పట్ల దానం నాగేందర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆమె రీటీ–÷–వట్ చేసిన విషయాల్లో తప్పేమీ లేదని, ఆమె అక్కడి వాస్తవ పరిస్థితినే ప్రజలతో పంచుకున్నారని అన్నారు. ఇందులో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశించి ఆమె ఏమి అనలేదని, ఆమెపై విమర్శలు అనవసరమని ఆయన స్పష్టం చేస్తూ సంఘీభావం తెలిపారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

ముమ్మరంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇంటి సర్వే



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 25 ఏప్రిల్ 2025 పేజీలు : 8


# అదనపు కలెక్టర్‌గా నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ ఏప్రిల్ 24 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ గురువారం మధ్యాహ్నం నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా అదనపు బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సెలవులో ఉన్నారు. ఆయన స్థానంలో ఇన్చార్జిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఆయనకు కలెక్టరేట్ పరిపాలన అధికారులు మోతీలాల్, అంజయ్య, సిబ్బంది స్వాగతం పలికారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ గా అమిత్ సెప్టెంబర్ 5, 2024న బాధ్యతలు చేపట్టారు. సుమారు 7 నెలల 19 రోజుల అనంతరం అదనపు కలెక్టర్ అదనపు బాధ్యతలు చేపట్టారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ గా రాకముందు వికారాబాద్ అదనపు కలెక్టర్ గా ప్రొబేషన్ పీరియడ్ లో పని చేశారు. అక్కడ నుండి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ గా వచ్చారు.







## పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలి

వార్త 8లో



## స్కూల్ యూనిఫామ్స్‌ను పరిశీలించిన డిఈఓ

వార్త 8లో

## బీఆర్ఎస్ సభా స్థలి ఏర్పాట్లు పరిశీలించిన సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఈ నెల 27న ఎల్కతుర్తి నిర్వహించే బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభ వేదికను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగాణంతో పాటు పార్కింగ్ స్థలాలు, సభకు తరలి వచ్చే మార్గాలను బీఆర్ఎస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. సీపీ వెంట డీసీపీ అంకిత్ కుమార్ పోలీస్ అధికారుల తో పాటు బీ ఆర్,ఎస్ నేతలు మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఆర్,ఎస్,ప్రవీణ్ కుమార్, పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.



# మామిడి పండ్ల మార్కెట్‌ను వినియోగించుకోవాలి

-సహజ సిద్ధంగా పండిన మామిడి పండ్ల విక్రయం
-వివిధ సీజన్ లలో వచ్చే పండ్లను మార్కెట్‌లో అమ్మేలా చర్యలు
-ఖమ్మం నగరంలో మామిడి పండ్ల మార్కెట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

వార్త 2లో





## పహల్గామ్ అమరులకు ఘన నివాళులు అర్పించిన న్యాయవాదులు

వార్త 8లో

# పాకిస్తాన్ ముష్కరులను శిక్షించాలి

## సూర్యాపేట జర్నలిస్టుల ఐక్యవేదిక



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ సూర్యాపేట జిల్లా జర్నలిస్టుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తులతో రైతు బజార్, అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి వాణిజ్య భవన్ వరకు కోవత్తులతో నిరసన ర్యాలీని చేపట్టారు. అనంతరం పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ పాక్ కవింపు చర్యలకు భారతదేశం భయపడేది లేదని, పాక్ పేరిత ఉగ్రవాద చర్యలకు పాల్పడిన వారిపై తక్షణమే ప్రపంచ దేశాలు స్పందించి పాకిస్తాన్ ను ప్రపంచ పటంలోని కనుమరుగయ్యేవరకు తుది మట్టించాలన్నారు. ఇలాంటి చర్యలు జరిగినప్పుడు దేశం మొత్తం ఏకతాటిపై ఉండాలన్నారు. దేశంలో హిందూ,ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, పార్శియన్ తారతమ్యాలు లేకుండా ముక్తకంఠంతో మనమంతా భారతీయులం అనే నినాదంపై ఒకటై ఉండి పాకిస్తాన్ పిరికి చర్యలకు భారతదేశం భయపడదనే సంకేతం ప్రపంచ దేశాలకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టీవీ9 శేఖర్, ఐతబోయిన రాంబాబు గౌడ్, బంటు కృష్ణ, బుక్క రాంబాబు, గుణగంటి సురేష్,పాల్వాయి జానయ్య,రాపర్తి మహేష్ గౌడ్, శీగ సురేష్,విజయ్, రామకృష్ణ,ఎరుకల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒకరికి బదులుగా మరొకరు పరీక్ష

**మిర్యాలగూడ, ఏప్రిల్ 24 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని ఓపెన్ పదో తరగతి పరీక్షలో ఒకరి బదులు మరొకరు పరీక్ష రాస్తున్న సమాచారంతో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు సమక్షంలో పరీక్ష రాసే వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు మండల విద్యాధికారి ఎల్.బాలునాయక్ తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ ఛాంబర్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20నుండి మిర్యాలగూడ పట్టణంలోని బకాల్వాడ జడ్పిహెచ్ఎస్, జడ్పి బాలికల హెచ్ఎస్, ఉన్నత పాఠశాల, సెయింట్ మేరీ పాఠశాలలోనీ పరీక్ష కేంద్రాల్లో ఓపెన్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, అంతా ప్రశాంతంగా జరుగుతున్నాయని, డిఇఓ, ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ లు తరచూ తనిఖీ చేశారన్నారు. గురువారం జడ్పి బాలికల హెచ్ఎస్ లో ఒకరి బదులు మరొకరు పరీక్ష రాస్తున్నారని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు రావడంతో తహసీల్దార్ హరిబాబుతో వెళ్లి గువ్వా శ్రీనివాస్ బదులు ఎ. శ్రీనివాస్ రాస్తుండటంతో అతన్ని పట్టుకుని వన్ టౌన్ పోలీసులకు




అప్పగించామని, ఫిర్యాదు చేశామని తెలిపారు. అదేవిధంగా పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్, ఇన్విజిలేటర్ లపై శాఖ పర చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారి సిఫారసు చేశానని ఎంఇఓ తెలిపారు. ఈ రోజు కూడా డిఇఓ బిక్షపతి, ఓపెన్ స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ నాయక్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారనీ తెలిపారు.

# నాగారం భూదాన్ భూములపై పిటిషన్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మహేశ్వరం మండలం నాగారం భూదాన్ భూముల్లో అక్రమాలు జరిగాయని మహేశ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. భూదాన్ భూముల్లో అక్రమాలపై ప్రభుత్వం, భూదాన్ బోర్డుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీతో దర్యాప్తు చేయించాలని కోరారు. పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ భాస్కర్‌రెడ్డి.. వివాదాస్పద భూమిపై ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దని ఆదేశించారు. దర్యాప్తు నిర్వహిస్తే వాస్తవాలు బయటికొస్తాయన్నారు. ఈ మేరకు ప్రభుత్వం, సీబీఐ, ఈడీతోపాటు– ప్రతివాదులకు నోటీ–సులు జారీ చేశారు. విచారణను జూన్ 26కు వాయిదా వేశారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రతివాదులుగా ప్రభుత్వంతోపాటు– పలువురు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, వారి భార్యలు, పిల్లలను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది.

# మామిడి పండ్ల మార్కెట్ ను వినియోగించుకోవాలి

### –సహజ సిద్ధంగా పండిన మామిడి పండ్ల విక్రయం

### –వివిధ సీజన్ లలో వచ్చే పండ్లను మార్కెట్ లో అమ్మేలా చర్యలు

### –ఖమ్మం నగరంలో మామిడి పండ్ల మార్కెట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రైతులు వినియోగదారులు మామిడి పండ్ల మార్కెట్ ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం ఖమ్మం నగరం రోటరీ నగర్ లో గల వీధి వ్యాపారుల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మామిడి పండ్ల మార్కెట్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోటరీ నగర్ లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో 30 పైగా స్టాళ్లతో మామిడి పండ్ల మార్కెట్ ను నూతనంగా ఏర్పాటు చేసుకున్నామని మొదటి రోజున మూడు స్టాల్ లలో రైతులు పండ్ల అమ్మకం చేపట్టారని విస్తృత ప్రచారం కల్పించి రైతులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసి మొత్తం స్టాల్ లు నిండుగా పండ్ల వ్యాపారం జరిగేలా చూడాలని తెలిపారు.ఖమ్మం పరిసర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మామిడి రైతులు ఇక్కడికి విచ్చేసి పండ్లు విక్రయిస్తారని కలెక్టర్ తెలిపారు.రైతులకు వినియోగదారులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ అందుబాటులోకి వచ్చిందని దళారులు లేకపోవడంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని వినియోగదారులకు సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్లు అందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.మామిడి పండ్ల మార్కెట్ మాత్రమే కాకుండా మామిడి సీజన్ ముగిసిన తర్వాత వివిధ సీజన్లలో వచ్చే ప్రత్యేకమైన పండ్లు జామ, సీతాఫలం, బొప్పాయి వంటివి రైతులు నేరుగా వచ్చి ఇక్కడ విక్రయించేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ వ్యాపారులకు పండ్ల కవర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి ఎంవి మధుసూదన్ జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్ స్థానిక కార్పొరేటర్ నీరజ ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలి

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

దేశభద్రతకు పెను సవాల్ గా మారిన ఉగ్రవాదాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూకటి వేళ్లతో పెకిలించాలని, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం నేరేడుచర్లలో వాసవీ,మరియు వనితా క్లబ్ ల



ఆధ్వర్యంలో పహల్గామ్ లో టూరిస్టులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులను నిరసిస్తూ,పట్టణంలో ర్యాలీ నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ఉగ్ర మూకలు సైనికుల ముసుగులో టూరిస్టుల వద్దకు వచ్చి కాల్పులు జరిపి,27 మంది అమాయకులను పొట్టన పెట్టుకోవడం,పిరికి పందల చర్య అని అభివర్ణించారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకొని ఉరితీయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గరిణె అరుణ , డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్తా లక్ష్మణ్, జిల్లా సాంప్రదాయాల ఇన్చార్జి వీరవల్లి శ్రీలత, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీ నరసింహారావు, వాసవి మరియు వనిత క్లబ్ అధ్యక్షులు ఐత సుమన్ గరిణె జ్యోతి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులు రజిత-సుమన్‌లను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల





ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని కొర్లబోడు తండా గ్రామ పంచాయతీలో భూక్యా వీరన్న- చిట్టి దంపతుల ముద్దుల కుమార్తె రజిత- సుమన్ లా వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల ప్రెసిడెంట్ భూక్యా చిన్నయ్య నాయక్ తాత రఘురాం వాంకుడోత్ దీప్లా నాయక్ కోటేష్ నాయక్ రాజ్ కుమార్ శంకర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**నూతన వధూవరులను ఆశీర్వదించిన భూక్యా చిన్నయ్య నాయక్**

రఘునాథపాలెం మండలంలోని కొర్లబోడు తండా గ్రామపంచాయతీలో భూక్యా వీరన్న- చిట్టి దంపతుల ముద్దుల కుమార్తె రజిత- సుమన్ లా వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రెండవ కార్పొరేటర్ మల్లీది వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల ప్రెసిడెంట్ భూక్యా చిన్నయ్య నాయక్ రాజ్ కుమార్ శంకర్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవార్లకు బోనాలు



కొమురవెల్లి అక్షితన్యూస్:

కొమరవెల్లి మండలంలోని తపాస్ పల్లి గ్రామంలో ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామ దేవతల పండుగల కార్యక్రమం ఘనంగా ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్దమ్మ తల్లితో పాటు పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లికి బోనాలను గ్రామస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు కుల సంఘ సభ్యులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు. నేడు జరిగే మైసమ్మ తల్లి పండుగ కార్యక్రమంలో అందరూ పాల్గొని అమ్మవారుల కృపకు పాత్రులు కావాలని కోరారు.

# అపరమేధావి డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తికి విశ్వ ప్రపంచ రికార్డుల జాబితాలో చోటు

### -ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ చేతుల మీదుగా అవార్డు సన్మానం

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి విశ్వ ప్రపంచ రికార్డు ల జాబితాలో చోటు దక్కింది. ఈ రికార్డును డాక్టర్ దివ్యమూర్తి ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ చేతుల మీదుగా ఖమ్మంలో అందుకోవడం జరిగింది. తదనంతరం డాక్టర్ దివ్య మూర్తిని మేయర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ దివ్యమూర్తి లాంటి వ్యక్తులు సమాజానికి చాలా అవసరమని మేయర్ తెలిపారు. డా. దివ్యమూర్తి ప్రతిభను గుర్తించి అతనికి అభిమానుల సంఘం ఏర్పడడం గొప్ప విషయం అని చెప్పారు. ఈ విశ్వ ప్రపంచ రికార్డు రావడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 56 అవార్డులు వచ్చాయని, 101 చోట్ల సన్మానం జరిగిందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవుట మధు రమేష్ సిద్దు మేయర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మున్నేరు నిర్వాసితులకు న్యాయం చేయాలని కలెక్టర్ కి వినతి



ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరం మున్నేరు కాంక్రీట్ గోడ భూ నిర్వాసితులకి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ని కలిసి మాకు 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలి అని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందించారు. తమ భూములు బలవంతంగా లాక్కోవద్దని నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో ఉద్యమ నేత అల్లిక వెంకటేశ్వరరావు భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ తరపున లక్ష రూపాయలు డిపాజిట్......

నంగునూర్, అక్షిత ప్రతినిధి:

ఉద్యమంలో పనిచేసి అనారోగ్య కారణం వల్ల ఈ మధ్యకాలంలో చనిపోయిన నర్మెట గ్రామానికి చెందిన గంధమల యాదగిరి మాదిగ కుటుంబానికి ఎమ్మార్పీఎస్ పక్షాన 100,000 అక్షరాల ఒక లక్ష రూపాయలు వారి కుమార్తెల పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పనిచేసిన వాళ్ళను ఎప్పుడు కూడా గుర్తించుకుంటుందని గందమల్ల యాదగిరి మాదిగ ఉద్యమం కోసం ఎంతో శ్రమించారని వారి కుటుంబనికి ఎమ్మార్పీఎస్ ఏప్పటికీ అండగా ఉంటుందానీ కుటుంబానికి భరోసా ఇచ్చారు. యాదగిరి భార్య జ్యోతి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్. ప్రకాష్ , యాదగిరి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం..

కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ తహసిల్దార్ వాజిద్ అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన హైటెక్ చలివేంద్రం వద్ద దాతలు పందిరి సత్యనారాయణ, షర్మిల 31వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి సహకారంతో మండుటెండలో వెళ్లే పాదచారులకు చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజలు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు దాతలు ముందుకు వచ్చి చేయూతనందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గరినే శ్రీధర్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగండ్ల రాజశేఖర్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఓరుగంటి కిట్టు, ఉపాధ్యక్షులు యాద సుధాకర్, సభ్యులు గుడు గుంట్ల సాయి, వెంకటరమణ, సుధాకర్, శ్రీనివాసరావు, హైమావతి, రంగారావు, సురేందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# నిజాయితీ చాటుకున్న నిజాంనగర్ వాసి ఏర్పుల రామకృష్ణ

డిండి /అక్షిత ప్రతినిధి :

డిండి మండలం,నిజాంనగర్ గ్రామానికి చెందిన ఏర్పుల రామకృష్ణ తన మేనకోడలను దేవరకొండ బస్టాండ్ లో బస్సు ఎక్కిస్తున్న సందర్భంలో దేవరకొండ నుండి హైదరాబాద్ వెళ్తున్న బస్సులో ఒక ప్రయాణికుడి పర్సు రామకృష్ణ కు దొరికింది. ఆ పర్సు ను దేవరకొండ బస్టాండ్ కౌంటర్ లో ఆర్టీసీ సిబ్బందికి అందజేశాడు. నిజాయితీ చాటుకున్న రామకృష్ణ ను ఆర్టీసీ సిబ్బంది నిజాంనగర్ గ్రామస్తులు అభినందించారు.



# బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ





**మిర్యాలగూడ ఏప్రిల్ 24 అక్షిత ప్రతినిధి :**

న్యాయవాదుల సంఘం(బార్ అసోసియేషన్) మిర్యాలగూడ కు జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షులు నేతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అలుగుబెల్లి భూపతిరెడ్డి, ఉపాధ్యక్షులు సుండి శ్రీనివాస్, కోశాధికారి గొడ్డటి సాయికుమార్ యాదవ్, కార్యవర్గం కోర్టు ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం జరిగిన సభలో తమ పర భేదములు చూడకుండా న్యాయవాదులు ఉంచిన బాధ్యతలను చిత్తశుద్ధితో నెరవేరుస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. పహాల్గం సంఘటనలో మరణించిన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు. సంఘటనకు వ్యతిరేకంగా సంతాప సూచకంగా ఎలాంటి సన్మాన కార్యక్రమాలు గాని శాలువాలు బొకేలు గాని స్వీకరించకూడదని అధ్యక్ష కార్యదర్శులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌరు వెంకటేశ్వర్లు, లింగంపల్లి అంజయ్య, మాలి ఉమా శంకర్ రెడ్డి, గోదాల వెంకటరెడ్డి, మంద సైదులు, మువ్వ అరుణ్ కుమార్, రఘురామారావు, ఇబ్రహీం, గూడూరు శ్రీనివాసరావు, చంద్రశేఖర్రెడ్డి, పవన్ కుమార్, రెడ్డిపల్లి సైదులు, ఆర్.భాస్కర్, మట్టయ్య , పరమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పి నరసింహ



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మిశారద ను ఈరోజు కోర్టు సముదాయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన ఎస్పి . అంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు క్యాలండర్ నంబర్, కేసు ట్రైయల్స్, లోక్ అదాలత్ నిర్వహణ, కేసుల్లో నేరస్తులకు శిక్షల అమలు మొదలగు అంశాల గురించి చర్చించారు. కోర్టు అధికారులు పోలీసు సమన్వయంతో పని చేసి త్వరితగతిన కేసుల పరిష్కారం చూపాలని జడ్జి అన్నారు.

# ఉగ్రవాదుల దాడి అమానుషం

## మైనార్టీ నాయకులు ఎస్ఎం. గౌసన్

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

ఉగ్రవాదులు అమాయకులను పొట్టన పెట్టుకోవడం అత్యంత బాధాకరమని మైనార్టీ నాయకులు ఎస్ ఎం. గౌసన్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదుల దాడి ఘటనను అన్ని కోణాల్లో పరిశీలన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదానికి బలి అయిన అమాయకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో సయ్యద్ ఆదిల్ హుస్సేన్ ఉగ్రవాదులతో పోరాడి భారత పర్యటకులను రక్షించే ప్రయత్నం చేసి ఈ ప్రయత్నంలో ఉగ్రవాదుల చేతిలో బలైపోయాడని ఆయన పేర్కొన్నారు. మానవత్వం మరిచి హిందూ ముస్లిం అనే తేడా లేకుండా ఉగ్రవాదులు అందరిని చంపారని పేర్కొన్నారు. మతాల మధ్య రాజకీయాలు చేయకుండా వాస్తవాలను పరిశీలించి ఉగ్రవాదులను అంతమొందించే లక్ష్యం భారత్కు ఉండాలని అన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని కోరారు. ఈ సమయంలో వాస్తవాలను పక్కదారి పట్టించకుండా నిజాలను నిర్భయంగా వెలికి తీసి ఈ సంఘటనకు కారణమైన ఉగ్రవాదులను అత్యంత కిరాతకంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదానికి కులం మతం లేదని భారతీయులను చంపడమే లక్ష్యంగా వాళ్ళు వచ్చినట్టు కనిపిస్తుందని దేశంలోకి అడుగుపెట్టి అమాయకులను అత్యంత పాషవికంగా చంపిన ఉగ్రవాదాన్ని రూపుమాపాలని కోరారు. భారతదేశంలో ఆర్మీ వెంట అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని అందరూ ముక్తకంఠంతో ఉగ్రవాదాన్ని నశింపజేయడమే కోరుతున్నారని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ ఘటనలో గాయపడ్డ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు..



# ప్రైవేట్ వైద్యానికి ప్రాధాన్యత చూపుతూ ,ప్రభుత్వ వైద్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న వైద్యులు

### పేద ప్రజలకు శాపంగా మారిన ప్రైవేట్ వైద్యం,ఆరోగ్యశ్రీ అంటేనే అవమానంగా చూస్తున్న కార్పొరేట్ దవాఖనలు

### అనవసరపు పరీక్షలు,అక్కరలేని మందులు రాస్తూ పీక్కు తింటున్నారు

**వరంగల్, అక్షిత బ్యూరో:**




వైద్యో నారాయణో హరి పదం ఇపుడు డబ్బులు ఇచ్చి వైద్యం చేసుకుంటారో ప్రాణాలు గాల్లో కలుపుకుంటారో అనే విధంగా మారింది.ప్రభుత్వ వైద్యం కన్నా ప్రైవేట్ కార్పొరేట్ దవాఖానాలకే ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వ డాక్టర్లు రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రభుత్వ ఉద్యోగం తీసుకుంటూ ప్రజలతో కడుతున్న పన్నులతో జీతాలు పొందుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి పేద రోగులకు సేవ చేయాల్సిన గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న వైద్యులు ఎక్కడ కూడా తమ గౌరవాన్ని నిలుపుకునే ప్రయత్నాలు చేయడం లేదు. నూటికో కోటికో ఒక్కరు అన్నట్లు ఎక్కడో ఒకచోట ఆదర్శవంతమైన వైద్యులు ఉన్నారు కానీ అధిక శాతం వైద్యులు ప్రజల పనులతో జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ సహకారంతో వైద్య విద్య పూర్తి చేసుకున్నప్పటికీ ప్రజలు కట్టేటువంటి పనులతో తమ విద్య తమ జీతాలు పొందుతున్నప్పటికీ పేద రోగులకు సేవ చేయడంలో ఎక్కడ కూడా న్యాయం చేయడం లేదు. ఇటీవల వరంగల్ నగరంలో ఎంజీఎం దవాఖాన పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మండల స్థాయి జిల్లా స్థాయి దవఖానాల్లో పనిచేస్తున్న వైద్యులు తమ సేవలను పంచుకుంటున్నారు నేనొస్తే నువ్వు రావు నువ్వు వస్తే నేను రాను అన్నట్లుగా స్థానికంగా పనిచేస్తే సిబ్బందిని మేనేజ్ చేసుకుని విధులకు డుమ్మా కొడుతున్నారు. దాంట్లో పనిచేసే సబ్ స్టాఫ్ కూడా సమయానికి విధులకు రాకుండా డుమ్మా కొడుతూ వైద్యులు గట్టిగా అడిగితే మీరు వస్తున్నట్లు మమ్ములను అడుగుతున్నారు అన్నే సమాధానం చెబుతున్నారు దీనిని ప్రశ్నించాల్సిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి నెలకు మనకు జీతాలు వస్తున్నాయి మిగతా విషయాలు మనకెందుకులే అన్నట్లు నచ్చిన చోట నౌకరీ చెదుకుంటూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. వరంగల్ నగరం చుట్టూ అనేక కార్పొరేట్ వైద్యశాలలు వెలిశాయి గ్రామాలనుంచి వచ్చే పేద రోగులను ఆరోగ్యశ్రీ కార్డు,లేబర్ కార్డు ఉన్నప్పటికీ ఈ రోగానికి వైద్యం అందుబాటులో లేదు డబ్బులు ఇచ్చే చేయించుకోవాల్సిందిగా లేదా ప్రాణాపాయం తప్పదు అన్నట్లుగా వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ ఆర్థికంగా నష్టపోయేలా జలగల్లా పీడిస్తున్నారు. వైద్యానికి సంబంధించిన పరీక్షలు అవసరం ఉన్నా లేకున్నా ల్యాబ్ లకు పంపిస్తూ వేళల్లో వసూలు చేస్తూ వారి నుండి పర్సంటేజీలు పొందుతున్నారు. అలాగే పరీక్షల నిమిత్తం వసూలు చేసే డబ్బులలో సగం సగం గా పంచుకుంటూ పేద రోగులను లూటీ చేస్తున్నారు దీని పట్ల రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆరోగ్యశ్రీ వైద్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వైద్యం పేద ప్రజలకు ఉచితంగా అందేలా చూడాలని ప్రభుత్వ వైద్యం చేస్తున్న వైద్యులను ప్రైవేట్ ప్రాక్టీస్ చేయకుండా కట్టడి చేయవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నదని దీనిని ఐఎంఏ మెడికల్ కౌన్సిల్ ఇండియన్ మెడికల్ కౌన్సిల్ పటిష్టంగా విచారించి పేద రోగులకు న్యాయం చేయాలని అన్యాయానికి గురవుతున్న ప్రాణాలు సైతం విడుస్తున్న పేద రోగులు కోరుతున్నారు.



# అర్చక సంఘ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ

**సూర్యాపేట, అక్షిత ప్రతి నిధి:**

సూర్యాపేట జిల్లాల కేంద్రంలో ఉన్న విశ్వనాథ స్వామి దేవాలయ ప్రాంగణంలో సూర్యాపేట జిల్లా జేఏసీ అధ్యక్షులు దుపదీప నైవేద్య సంఘం అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి సభ్యులు వలివేటి వీరభద్ర శర్మ, సాగర్ శర్మ ఆధ్వర్యంలో దేవాలయ సిబ్బంది తో కలిసి 2025 ఉగాది నుండి ఉగాది నూతన డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ పాల్గొని మాట్లాడుతూ ఇప్పటివరకు ఇరవై ఒక్క జిల్లాల పర్యటన జరిగిందని మిగిలిన 12 జిల్లాల పర్యటన చేయాల్సి ఉందని పర్యటనలో భాగంగా వివిధ దేవాలయాల ఉద్యోగులను కలుసుకొని వాళ్ల సమస్యలు తెలుసుకొని కొన్నిసమస్యలను దేవాదాయ శాఖ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకపోతూ ముందుకు సాగడం జరుగుతుందని జిఐఏద్వారా వేతనాలు తీసుకునే అర్చక ఉద్యోగులు అదేవిధంగా ధూపదీప నైవేద్యార్చకులు వారి వేతనాలు సకాలంలో రావడంలేదని



ఆవేదన వెలుబుచుతున్నారని వారి సమస్యలను ఫైనాన్స్ డిపార్ట్మెంట్వారికితెలియజేయడంజరుగుతుందనిఈసందర్భంగా ఉపేంద్ర శర్మ పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నల్గొండ జిల్లా అర్చక ఉద్యోగ జేఏసీ నాయకుడు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## -జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

గెజిటెడ్ ఉద్యోగులు ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల సాధనకై టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో ????/??/???? న ఖమ్మం లో ఐడిఓసి నుండి జరిగే మోటార్ బైక్ ర్యాలీ మరియు టీఎన్జీవో ఫంక్షన్ హాల్ వద్ద జరిగే ఉద్యోగ సదస్సును జయప్రదం చేయాలని ఆకాంక్షిస్తూ నిన్న సన్నాహాక సమావేశం టీజీవో భవనం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగుల జేఏసీ పోస్టర్ ను టీజీఈ జేఏసీ జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస్ జిల్లా కన్వీనర్ కస్తాల సత్యనారాయణ టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మహిళా గెజిటెడ్ అధ్యక్షురాలు శ్రీమతి ఉషాశ్రీ కార్యదర్శి పి. సుధారాణి విజయ్ కుమారి టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు సూరంపల్లి రాంబాబు



జెల్లి పుష్పరాజ్ డాక్టర్ హరీష్ శంకర్ నాయక్ %వీణ%.జహీరుద్దీన్ ఎండ్ తాజుద్దీన్ అల్లు విజయ్ మోదుగు వెంకట్ యాకయ్య టీఎన్జీవో జిల్లా నాయకులు తాళ్లూరి శ్రీకాంత్ జైపాల్ శ్రీధర్ సింగ్ రుక్మారావు కోణార్ వీరన్న పాపాలాల్ టీజీవో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని రేపు జరగబోవు బైక్ ర్యాలీని మరియు ఉద్యోగుల సదస్సుని ప్రతి గెజిటెడ్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగుల హక్కుల సాధనకై జరుగుతున్న బైక్ ర్యాలీ మరియుఉద్యోగుల సదస్సు జయప్రదం చేయవలసిందిగా ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ పిలుపునిచ్చారు.

# ఖమ్మం ప్రశాంతి హాస్పిటల్ కు ఐఎస్ఓ ఎన్ఏబిహెచ్ గుర్తింపు

## -పలువురు అభినందనలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం పట్టణం నెహ్రూ నగర్ లోని ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఐఎస్ఓ, ఎన్ఏబిహెచ్ గుర్తింపును పొందినట్లు హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ కేసోజ్ భారత్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం నగరంతో పాటు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, నల్గొండ, కృష్ణా జిల్లాలతో పాటు ఉమ్మడి రాష్ట్రంలోనే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు అత్యాధునిక వైద్యం అందించామని పేర్కొన్నారు. అందరికీ అతితక్కువ ఫీజులుతో వైద్యం చేసినందుకు యాజమాన్యాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో కూడా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అభినందిస్తూ ఐఎస్ఓ డైరెక్టర్ అభినందనలు తెలిపారని డాక్టర్ భరత్ బాబు తెలిపారు. నాణ్యత, నిజాయితీ నిబద్ధత కలిగిన వైద్యులు ఉండడంతో ప్రశాంతికి అరుదైన గౌరవం లభించిందని ఈ సందర్భంగా వైద్యులకు డాక్టర్ భరత్ బాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ బసవయ్య చౌదరి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ హేమంత్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ జీవన్ కుమార్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



CERTIFICATE

This is to Certify that the Management System of

Prashanthi Super Speciality Hospital

#11 - 4 - 45/6/A/1, Nehru Nagar, Khammam - 507002, Telangana, INDIA

has been found to conform to the Quality Management System standard:

ISO 9001:2015

This certificate is valid for the following scope of operations:

Providing Services of Medical Treatment and Health Care

:: Certificate No :: IN59555A

| Date of initial registration | Date of this Certificate | Surv. audit on or before / Certificate expiry | Recertification Due |
|---|---|---|---|
| 17 April 2025 | 17 April 2025 | 16 April 2026 | 16 April 2028 |

This Certificate remains valid subject to satisfactory surveillance audits.

Director

STAUNCHLY MANAGEMENT AND SYSTEM SERVICES LIMITED

STAUNCHLY MANAGEMENT AND SYSTEM SERVICES PVT. LTD.

# చిల్లేపల్లి సబ్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం.





**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం చిల్లేపల్లి సబ్ సెంటర్ ను విజిట్ చేశారు. ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్ర ధనుస్సు స్పెషల్ టీకాల కార్యక్రమంలో 0-5 సం.ల పిల్లలకు గతంలో టీకాలు వేయించుకొనివారికి , మధ్యలో కొన్ని టీకాలు తీసుకోని ఆపిన వారికి, సంచార జాతుల వారికి, టీకాలు పూర్తిగా అందించాలని కార్యక్రమం ద్వారా వేస్తున్నారని తెలిపారు. 0-5 సం. ల పిల్లలు అందరు టీకాలు పొంది, వ్యాధులనుండి రక్షణ కల్పించాలని తెలియజేశారు.

# వెయిట్ లిఫ్టింగ్ లో కె ఆర్ ఆర్ డిగ్రీ విద్యార్థినిలకు బంగారు పథకాలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కే ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఏ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలుహైదరాబాదులోని రామంతపూర్ లో ఈనెల 19, 20వ తేదీల్లో జరిగిన తెలంగాణ ఇంటర్ డిస్టిక్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్- 2025 లో భాగంగా కే విజయ 52 వ కేటగిరిలో 130 కేజీలు, ఏ లక్ష్మీ ప్రసన్న 49వ కేటగిరిలో 120 కేజీల పవర్ లిఫ్టింగ్ విభాగాల లో పాల్గొని మొదటి స్థానం సాధించి రెండు బంగారు పతకాలు సాధించారు. గురువారం కళాశాలలో వెయిట్ లిఫ్టింగ్ లో బహుమతులు పొందిన ఇద్దరు విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హడస రాణి, అధ్యాపక బృందం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడా పోటీల్లో రాజకీయాల్లో రాణించాలని ప్రిన్సిపల్ డాక్టర్ అడస రాణి ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, అధ్యాపకులు డాక్టర్ బి సైదిరెడ్డి, జి సైదులు, ఎస్. ఎం.రఫీ, టి. రాజు, కేలోతు సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర,సంతులిత అభివృద్ధే నా ధ్యేయం..



## పి.ఎ.సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, తులసి నగర్, శ్రీ తులసి నగర్, కాకతీయ నగర్, చంద్రమ్మ బస్తి, పంచమి కాలనీ, ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీలలో రూ. 2 కోట్ల 8 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పి.ఎ.సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి.ఎ.సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 2 కోట్ల 8 లక్షల 50 వేల రూపాయల తో ఆల్విన్ కాలనీ ఫేస్ 1, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, తులసి నగర్, శ్రీ తులసి నగర్, కాకతీయ నగర్, చంద్రమ్మ బస్తి, పంచమి కాలనీ, ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీల లో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పి. ఎ. సి చైర్మన్ గాంధీ అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పి.ఎ.సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పి.ఎ.సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, ఆల్విన్ కాలనీ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్.ఎన్ రెడ్డి టెక్స్ టైల్స్ మెయిన్స్ బోటిక్ వారి శ్రీవారి చలివేంద్రం ప్రారంభం..




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి బాపూనగర్ ఎన్.ఎన్.రెడ్డి టెక్స్టైల్స్ మెయిన్స్ బోటిక్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రీవారి చలివేంద్రం కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ చలివేంద్ర ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ , ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ ప్రోపరేటర్ కుశల్ సింహారెడ్డి వారి స్టాప్ మౌలానా నర్సింగ్ రావు , మరియు నేతాజీ నగర్ కాలనీవాసులు కె నరసింహ యాదవ్ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్ సూర్య చంద్ర రెడ్డి , ఎక్సైడ్ బ్యాటరీ సర్వర్ కపిల్ చిట్ఫండ్ గ్రూప్ ఆఫ్ మేనేజర్స్ యాదవ్ రెడ్డి మొద్రి సత్తయ్య, అశోక్, రమేష్, దేవేందర్, కృష్ణ, ఓంకార్, రాఘవేందర్, రాజ్ కుమార్, కిషన్, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ ప్రాణకోటికి నీరే ఆధారం నీరు లేనిదే జీవం లేదు. మంటల మండుతున్న ఎండల్లో బాటసారులకు తాగునీరు అందిస్తున్నటువంటి కుశలసింహారెడ్డి కి అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం కలిగి ఉండాలి అని అన్నారు. ప్రతి యేటా ఈ కార్యక్రమం నిర్వహిస్తూ ఎంతో మంది దాహార్తిని తీరుస్తూ వారి నుంచి ఆశీస్సులు అందుకుంటూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించాలని మీకు ఈ అద్భుత కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నందుకుగాను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. సకల కోటి జీవులకు ఆహారం వేరు కావచ్చు కానీ దాహానికి మాత్రం నీరు కావాలి. అట్టి నీరును వృధా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనదని అన్నారు.

# ఇందిరమ్మ క్రాంతి పథకం కేంద్రాలను సందర్శించిన ఏ పి ఎం..!

## మండల అధికారి ఏ పి ఎం మధుసూదన్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండల పరిధిలో మద్రి కుంట తండా గ్రామంతో పాటు వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ క్రాంతి పథకం ద్వారా కొనుగోలు కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల అధికారి ఏ పి ఎం ఎం మధుసూదన్ సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పర్యవేక్షించి, కొనుగోళ్ల రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, రైతుల పూర్తి వివరాలను రికార్డుల్లో స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. కొనుగోళ్లు పూర్తైన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎప్పటికప్పుడు ఓ పీ ఎం ఎస్ లో కొనుగోళ్ల వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలంలో రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు గింజలు లేకుండా తేమశాతం వచ్చే విధంగా ఆరబోయాలని ఆయన చెప్పారు. ఐకెపి నిర్వాహకులు రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన కోరారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఐకెపి కేంద్ర నిర్వాహకులను సహించేది లేదని



ఆయన హెచ్చరించారూ. ఈ పరిశీలనలో సి సి ఆర్ విజయ లక్ష్మి, సి యాఫ్ బానోతు లక్ష్మణ్ నాయక్, సిబ్బందిలు ఇందిరమ్మ క్రాంతి పథకం కొనుగోలు నిర్వహ కమిటీ మెంబర్లు బానోతు భాస్కర్ నాయక్ శ్రీను నాయక్, ఆచ్చాలి రైతులు బానోతు లచ్చిరాం నాయక్, బోడియా, బాలాజీ, దేవా, వాలియా తదితరులు పాల్గొన్నారు.



# యాసంగి ధాన్యం కొనుగోలుకు సజావుగా జరగాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు రాకుండా ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ చేపట్టాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే చెల్లింపులు పూర్తిచేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 184 కొనుగోలు కేంద్రాలకు గాను 179 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 22 వేల 624 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరుతో కోతలు లేకుండా కొనుగోలు చేయు విధంగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, పాల్గొన్నారు.

# సంఘాలకు అతీతమైన పోరాటాలకు జర్నలిస్టులు సిద్ధం కావాలి

## 11 వ రోజుకు చేరిన వరంగల్ తూర్పు జర్నలిస్టుల డబుల్ బెడ్రూం ఇండ్ల రిలే నిరాహారదీక్షలు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ తూర్పు జర్నలిస్టులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 11వ రోజుకు చేరాయి. మండు ఎండలో కూడా జర్నలిస్టులు తమ హక్కుల సాధన కోసం తమ కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అప్పగించడం కోసం ప్రభుత్వం స్పందించి వెంటనే తమకు అధికారికంగా ఇండ్లు ఇచ్చేంతవరకు పోరాటం ఆపేది లేదని ప్రతిని పూనారు. జర్నలిస్టు సంఘాలు అని చెప్పుకుంటున్న కొన్ని సంఘాల వారు దీక్షా శిబిరానికి సంఘీభావం కోసం వచ్చేటువంటి రాజకీయ పార్టీల నేతలను రాకుండా తామే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిచ్చేటందుకు కృషి చేస్తున్నామని చెప్పుకునేందుకు దీక్షలు చేపడుతున్న జర్నలిస్టుల వద్దకు ఆయా రాజకీయ పార్టీల నేతలను రాకుండా అడ్డుకుంటున్నారని గతంలో మంత్రులుగా చేసిన వారు ఎమ్మెల్సీలుగా ఉన్నవారు సైతం దీక్షా శిబిరానికి వస్తున్నట్లు చెప్పి వారు రాకుండా తప్పించుకోవడం వెనక ఆ పార్టీలకు చెందిన సంఘాల కృషి ఉన్నదని ఏది ఏమైనా జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేది కొరకు డబుల్ బెడ్ రూమ్ లు అందించేంతవరకు సంఘాలకు పార్టీలకు అతీతంగా దీక్ష కొనసాగుతుందని ఈ సందర్భంగా నేటి దాత్రి ఎండి కట్ట రాఘవేంద్రరావు దీక్ష చేస్తున్న జర్నలిస్టులకు తన సంఘీభావం తెలియజేస్తూ స్థానిక నాయకులకు మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని జర్నలిస్టుల న్యాయమైన పోరాటానికి జర్నలిస్టుగా ఎప్పుడు తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా దీక్షను ఉధృతంగా నడిపించేందుకు సంఘాలకు అతీతంగా జేఏసీ ఏర్పాటు చేయబోతున్నట్లు దీనికి జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడే వర్కింగ్ జర్నలిస్టులు ఇందులో ఉండబోతున్నారని దీక్ష చేస్తున్న జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# భూ భారతితో రైతుల భూములకు పటిష్ట రక్షణ...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా..రైతుల భూములకు పటిష్ట రక్షణ కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం, జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని రైతు వేదికలో భూ భారతి – ఆర్ఓఆర్ చట్టంపై... అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యల పరిష్కారానికి చక్కటి అవకాశం ఉన్న దృష్ట్యా... రాష్ట్ర



ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా అన్ని మండలాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. భూ భారతి ద్వారా... రైతుల భూములను సర్వే చేయించి... హద్దులు నిర్ణయించి... మ్యాప్ తో సహా రిజిస్ట్రేషన్ సమయంలో ఇవ్వడం జరుగుతుందని... దీని ద్వారా భూములు కబ్జా చేసేందుకు అవకాశం ఉండదన్నారు.భూముల



వివరాలన్నింటిని ఆన్లైన్లో చూసుకోవచ్చని... గతంలో ఏదైనా భూ సమస్యలు వస్తే వాటి పరిష్కారం ఆర్డీఓ... తహసీల్దార్ ల చేతుల్లో ఉండేది కాదని... సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని... కానీ ఇప్పుడు ఈ భూ భారతి చట్టంతో దాదాపు 90% సమస్యలు తహసీల్దార్ వద్ద పరిష్కారమవుతాయని... లేదంటే ఆర్డీవోకు... కలెక్టర్ కు... అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు.అంతకుముందు భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.అదే విధంగా సదస్సుకు వచ్చిన రైతులు, తమ సందేహాలను అడుగగా, వాటిని కలెక్టర్ నిశితంగా వివరించి, నివృత్తి చేశారు. బచ్చన్నపేట ఐకెపి సెంటర్ ను తనిఖీ చేసిన కలెక్టర్... అనంతరం స్థానిక మండల కేంద్ర పరిధిలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, కేంద్రం నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా... కలెక్టర్ మాట్లాడుతూ... తేమ శాతం రాగానే కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని, ఆ వివరాలను వెంటనే ఓపీఎంఎస్ లో నమోదు చేయాలన్నారు. అలాగే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు.ఈ అవగాహన సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపీరాం, డీఏఓ రామారావు నాయక్, తహసీల్దార్ ప్రకాష్ రావు, ఎంపీడీవో మల్లికార్జున్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, ఐకెపి సీసీ విజయలక్ష్మి, కేంద్రం నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలి

### – సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి




**నాంపల్లి, అక్షిత న్యూస్:**

నాంపల్లి మండల సిపిఐ పార్టీ కౌన్సిల్ సమావేశం గురువారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో (సిపిఐ) పార్టీ మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఊరుపాక వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి ముఖ్య అతిథిగాహాజరై ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఘనంగా మేడే ఉత్సవాలను గ్రామ గ్రామాన జెండాలు ఎగురవేయాలని సిపిఐ పార్టీ గ్రామ శాఖ సమావేశాలు జరపాలని పిలుపునిచ్చారు పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని రైతులు పండించిన వడ్లకు ఎలాంటి ఆంక్షలు విధించకుండా ప్రభుత్వం వడ్లు కొనుగోలు జరపాలని సమయానికి రైతులకు బస్తాలు అందించి వడ్లు కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు, మండల కార్యవర్గ సభ్యులు కోరే సత్తయ్య, దండిగా వెంకటయ్య, గిరి స్వామి, కానుగుల మహేష్, బుషిపాక యాదయ్య, దశరథ, బుషిపాక యాదయ్య, అగ్గిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని తిమ్మంపేట గ్రామ పరిధిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, కొనుగోళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని



పర్యవేక్షించి, కొనుగోళ్ల రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, రైతుల పూర్తి వివరాలను రికార్డుల్లో స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు.కొనుగోళ్లు పూర్తైన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ లో కొనుగోళ్ల వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలంలో రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకన్న, డీవీహెచ్ఓ రాధా కిషన్, డీటీ సీఎస్ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలి

**పండ్ల వ్యాపారస్తుల సంగం అధ్యక్షుడు ఎస్.కె షమ్మీ**

**కోదాడ అక్షిత ప్రతినిధి**

పండ్ల వ్యాపారస్తులు అందరూ ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆ సంఘం అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ షేక్ షమ్మీ అన్నారు. ఈరోజు కోదాడ పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో సంఘ గౌరవ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ తో కలిసి సంఘ సంక్షేమ నిధి నుండి సభ్యులకు వడ్డీ లేని రుణాలను అందజేసి మాట్లాడారు. పండ్ల వ్యాపారస్తులు అధిక వడ్డీలకు తీసుకొని ఆర్థికంగా నష్టపోకుండా సంఘం అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాలను సకాలంలో చెల్లించి మరింత మందికి అవకాశం కల్పించే విధంగా సంఘ సభ్యులు అందరూ సహకరించి సంఘ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇస్మాయిల్, కోశాధికారి సుభాని, జానీ, జిలాని, సలీమా, శేషు ,నరసింహారావు, కరుణ తదితరులు పాల్గొన్నారు........

# స్కూల్ యూనిఫామ్స్ ను పరిశీలించిన డిఈఓ

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని వీరన్న పేట గ్రామంలో 2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించినటువంటి విద్యార్థుల స్కూల్ యూని ఫామ్స్ ను కుట్టడం పరిశీలించిన సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఈ. శ్రీనివాస్ రెడ్డి . అనంతరం ఆయన మాట్లాడుతూ జూన్ 1వ తేదీ వరకు కుట్టడం పూర్తి కావాలని, పాఠశాల ప్రారంభం అయ్యే నాటికి విద్యార్థుల యొక్క యూనిఫామ్స్ కుట్టడం పూర్తి ఐ పాఠశాలలో చేరే విధంగా చూడాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డిఈఓ వెంట మండల విద్యాశాఖ అధికారి రచ్చ కిష్టయ్య మరియు పి.కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పహల్గామ్ అమరులకు ఘన నివాళులు అర్పించిన న్యాయవాదులు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల కోర్టు ఆవరణంలో బార్ అసోషియేషన్ అధ్యక్షతన గురువారం న్యాయమూర్తి కృష్ణ తేజ మరియు కోర్టు సిబ్బంది కలిసి పహల్గామ్ అమరులకు ఘన నివాళులు అర్పించి, సంతాపం తెలియజేశారు. అనంతరం బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి చేర్యాల పట్టణ మెయిన్ రోడ్ పై ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల బార్ అసోషియేషన్ అధ్యక్షులు ఆరెళ్ళ వీరమల్లయ్య , సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# ముమ్మరంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇంటి సర్వే

**ప్రత్యక్షంగా సర్వే నిర్వహిస్తున్న ఎంపీడీవో భూక్య యాకూబ్ నాయక్**

**అర్హులను గుర్తిస్తున్న అధికారులు**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులకి సంబంధించిన సర్వే ముమ్మరంగా సాగుతున్నాయి. ఎన్నారం గ్రామంలో రామన్నపేట ఎంపీడీవో భూక్య యాకూబ్ నాయక్ ఇందిరమ్మ ఇంటి సర్వేలో పాల్గొని నిజమైన అర్హులను గుర్తించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని ఎవరు కూడా కంగారు పడవద్దని దాపాల వారీగా ప్రతి ఒక్క అర్హులైన వారికి ఇండ్లు ప్రభుత్వం తరఫున కట్టిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఎన్నారం గ్రామంలో తానే ప్రత్యేకంగా పర్యటించి నిజమైన నిరుపేద కుటుంబాలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

# పహల్గామ్ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

**ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు అంజద్**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 24 అక్షిత ప్రతినిధి :**

కాశ్మీర్ లోని పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అంజద్ తీవ్రంగా ఖండించారు, మృతులకు నివాళులర్పిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ లో పర్యటించడానికి వెళ్లిన యాత్రికులను ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. మిల్ట్రీ దుస్తుల్లో ఉగ్రవాదులు వచ్చారని కథనాలు వెలువడుతున్నాయని, మొత్తం ఘటనపై సమగ్ర విచారణ చేసి వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం ద్వారా కాశ్మీర్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. కాశ్మీర్ ప్రజలంతా ఉగ్రవాదుల దాడులకు నిరసనగా బంద్ ప్రకటించి, పాటించడం మంచి పరిణామమన్నారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఉగ్రవాదుల చర్యలను ఖండించారు, మృతుల కుటుంబాలకు అందరం అండగా నిలబడాలని కోరారు. సమావేశంలో అవాజ్ నాయకులు ఆయూబ్, కరిమున్నిసా బేగం, సమద్ పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ న్యాయవాదుల నిరసన

**కోదాడ అక్షిత ప్రతినిధి**

జమ్మూకాశ్మీర్ లోని పహల్ గాం లో టూరిస్టులపై జరిపిన ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ గురువారం నాడు కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపి,ఉగ్రదాడుల్లో మరణించి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది మేకల వెంకట్రావు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి %=%. రామకృష్ణ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య మాట్లాడుతూ అకారణంగా అమాయక టూరిస్టు లపై ఉగ్రవాదులు దాడి జరపడం ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ప్రశాంత జమ్మూకాశ్మీర్ లో పెరిగిన టూరిజంను దెబ్బతీయదానికి,ఉగ్రవాద మూకలు వికృతంగా వ్యవహరించారన్నారు. ఉగ్రవాదుల దాడులలో మరణించిన మృతులకు ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ నయీమ్, కోశాధికారి కోదూరువెంకటేశ్వరరావు,లైబ్రరీ సెక్రటరీ బండారు రమేష్, సీనియర్ న్యాయవాదులు, పాలేటి నాగేశ్వరరావు, వేజల్ల రంగారావు,రంజాన్ పాషా,శరత్ బాబు, ఈదుల కృష్ణయ్య,రామిరెడ్డి, గట్ల నర్సింహారావు, బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు యడ్లపల్లి వెంకటేశ్వరరావు, వి.ధనలక్ష్మి,హుస్సేన్, సామ నవీన్,%ంఒ% చలం,కె.మురళి, కరీం,ఎం.రాజారాం, ఎం.రామకృష్ణ,ముల్క వెంకటరెడ్డి,దావీదు, నాగుల్ మీరా, హేమలత,బెల్లంకొండ గోవర్ధన్,పెద్దబ్బాయ్, రాజు,కె.శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

